మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 29 నవంబరు 2024 | పేజీలు 8




- రైతు పండుగ ద్వారా కొత్త పంటలు, యాంత్రీకీకరణ పై రైతులకు అవగాహన
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### నూతన ధోరణులు, లాభదాయక

# వ్యవసాయంపై అవగాహన కలిగించాలి

**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** రానున్న నాలుగు సంవత్సరాలలో రైతుల కోసం ప్రభుత్వం అనుకున్న పనులన్నీ చేసి రైతులతో సెహబాస్ అనిపించుకుంటుంటుందని, రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు గురువారం ఆయన మహబూబ్నగర్ జిల్లా, అమిస్తాపూర్ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన రైతు పండుగ వ్యవసాయ ప్రదర్శనను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ,రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లతో కలిసి ప్రారంభించారు . ఈ రైతు పండుగ వ్యవసాయ ప్రదర్శనలో ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, ఆహార పదార్థాల ప్రదర్శన పై 117 స్టాళ్లు, ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం తోపాటు, సాంకేతికతను జోడించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే విధంగా వ్యవసాయ మెలకువలను అందించడానికి మహబూబ్ నగర్ లో ఏర్పాటు చేసిన రైతు పండుగ వ్యవసాయ సదస్సు ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ రంగంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకటరెడ్డి లాంటి మేధావులు రైతులకు లాభసాటి వ్యవసాయం ఏ విధంగా చేయాలో ఈ సదస్సులో అవగాహన కల్పిస్తారని అన్నారు. చింతల వెంకట్ రెడ్డి గురించి ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఏ పంట వేసినా అత్యధిక దిగుబడి తీయడంలో చింతల వెంకట్ రెడ్డి ఆదర్శంగా ఉంటారని కొనియాడారు. ఇతర దేశాల్లో ఎలాంటి పంటలు పండించి లాభం పొందుతున్నారు, కొత్త పంటల పై రైతులకు మూడు రోజుల సదస్సులో అవగాహన కల్పిస్తారని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదృష్టం కొద్దీ పాలమూరు జిల్లా ముద్దు బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారని, ఈ జిల్లాను వలసల జిల్లా కాకుండా వలసలు వచ్చే జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నారని తెలియజేశారు. రాబోయే 4 సంవత్సరాల్లో ప్రభుత్వం రూపొందిస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామన్నారు. అత్యంత లాభదాయకమైన పంట పామాయిల్ అని, దీనిని జంతువులు, చీడ పురుగులు నష్టం చేయవని, అందువల్ల పామాయిల్ పంటను రాష్ట్రవ్యాప్తంగా రైతులు సాగు చేయాలని పిలుపునిచ్చారు.



- ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 117 స్టాళ్ళతో ఏర్పాటుచేసిన ఇంత గొప్ప రైతు సదస్సు ను ఇప్పటి వరకు తాను చూడలేదని అన్నారు. 2003-2004 ప్రాంతంలో వ్యవసాయం దండగ అని ప్రచారం జరిగితే అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రారంభించి కొంతవరకు పూర్తి చేయడం వల్ల వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించారన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసినా ప్రస్తుత ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం సాహసోపేత నిర్ణయం తీసుకుంటూ వాటిని సాకారం చేసుకుంటూ ముదుకు పోతుందన్నారు. వ్యవస్థ అనేది శాశ్వతమని పాలించే నాయకుల నిర్ణయాల్లో దార్శనికత, అంకిత భావం ఉండాలని ఆలాంటి నిర్ణయాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్నారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ఏవిధంగా చేయాలి, ఆధునిక పద్ధతులు, ఆధునిక వంగడాలపై సాంకేతికతను మేధావుల చేత రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. మహబూబ్ నగర్ లో ఏర్పాటు చేసిన రైతు పండుగలాగ రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలలో ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు అన్ని రంగాల్లో అన్యాయం జరిగిందని అన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 70 వేల కోట్లు కంటే తక్కువ రుణభారం ఉండేదని,గడచిన పది సంవత్సరాల కాలంలో

మిగతా 2లో

### అన్నదాతలు రైతు సదస్సును

## సద్వినియోగం చేసుకోవాలి

- వ్యవసాయ శాఖ స్టాల్స్‌ను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గురువారం నుండి ప్రారంభమైన రైతు సదస్సును ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 30వ న ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త రైతు పండగ ఉత్సవాల సందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన రైతు సదస్సులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ , జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుల తో కలిసి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ ఈ రైతు సదస్సులో పలు కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ల ద్వారా అన్నదాతలకు, మహిళా సంఘం సభ్యులకు, నిరుద్యోగ యువతకు, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు చేయాలనుకునే వారికి తగిన ప్రోత్సాహకం అందిస్తారని ఆసక్తి గలవారు స్టాల్స్ ను సందర్శించి వారి వారి వివరాలను నమోదు చేయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిన అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అధికారులు, వివిధ కంపెనీల యాజమాన్యం, బ్యాంకుల అధికారులు, ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## డేటా నమోదులో పొరపాట్లకు తావివ్వకండి

### - జిల్లా కలెక్టర్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి, కులగణన, సమగ్ర సర్వే ఆన్ లైన్ డేటా ఎంట్రీ ని ఎలాంటి తప్పులకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం తెలకపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను కలెక్టర్ సునిశితంగా పరిశీలించారు. డేటా ఆపరేటర్లు తప్పులు లేకుండా కుటుంబ వివరాలను ఎంట్రీ చేయాలని సూచించారు. తెలకపల్లి మండలంలో 14,891 కుటుంబాలకు నిర్వహించిన సర్వే పత్రాలలో, ప్రతిరోజు 1500 సర్వే పత్రాలను ఆన్లైన్ నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యుమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలని అన్నారు. సర్వే డేటా ఎంట్రీ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను క్షుణ్ణంగా, సజావుగా ఆన్లైన్ లో నమోదు చేయాలని డేటా ఆపరేటర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈప్రక్రియ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో తాహసిల్దార్ లకు సూచించారు. తెలకపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సర్వే కు సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తి చేసిన పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో చాలా జాగ్రతగా బాక్స్ లో భద్రపరిచిన వాటిని కలెక్టర్ పరిశీలించారు. డేటా ఎంట్రీ పూర్తి అయిన సర్వే పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని ఎంపీడీవోను ఆదేశించారు కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జాకిర్ అలీ, తెలకపల్లి ఎంపీడీఓ శ్రీనివాసులు సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# రిజిస్ట్రేషన్‌లో.. గోల్మాల్..



- ఒకరిపై ఉన్న ఆస్తి మరొకరిపై రిజిస్ట్రేషన్
- మామూలు ఇస్తే దేన్నైనా రిజిస్ట్రేషన్ చేస్తాం
- అలంపూర్ సబ్ రిజిస్టర్‌లో అధికారుల నిద్రమత్తు
- లంచాల అవతారంలో అలవాటు పడుతున్న రిజిస్ట్రేషన్ అధికారులు

**అలంపూర్ మేజర్ న్యూస్:** రాజు తలుచుకుంటే సామ్రాజ్యాన్ని ఏమైనా చేస్తాడనే ఆలోచనతో రాజు రాజ్యంలో ఉన్న ప్రజలను తన సామ్రాజ్యంలో ఏకతాటిగా నిలబడకుండా ప్రజల సొమ్మును బహిరంగంగా దోచేసిన సొమ్మును తన వారసులకు లక్షలు కోట్ల రూపాయలను కూడబెడుతున్న వైనంలో భాగంగా అలంపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారులు ఆడిందట పాడిన పాట లంచాల అవతారంలో ప్రజల నుంచి దోచేస్తూ తమ ఆసులను పెంచేసుకుంటూ ప్రజల యొక్క సొమ్మును ప్రజల ఆస్తులను ఎవరి పేరు మీద ఉన్న మాకు ఏంటి స్టాంప్ వెండర్లు రాసింది మేము రిజిస్ట్రేషన్లు చేసి అమలు చేసి వేరే వారిపై ఆస్తులను రిజిస్ట్రేషన్ చేస్తామని లంచాల అవతారంలో అలంపూర్ సబ్ రిజిస్టర్ అధికారులు అవతారం ఎత్తుతూ ఉన్నారని ప్రజలు వారిపై మండిపడుతున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం మరియు గద్వాల సబ్ రిజిస్టర్ కార్యాలయం రెండు సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉండగా వీటిలో ప్రధానంగా అలంపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారులు తమకు లంచాలు వస్తే దేనినైనా ఎవరి ఆస్తులైన మేము రిజిస్ట్రేషన్ చేసి వారికి అప్పజెప్తామనే ఆలోచనలు ఉన్నారని ఈ తథాంగం అలంపూర్ మండల కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో 21-31 ప్లాట్ నెంబర్ శేసిరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి పేరు మీద ఉన్న ప్లాట్లు వేరే వారి పేరు మీద దొంగ టాక్స్ ప్రాపర్టీని సృష్టించి తమకు అందినంత దోచుకుని వేరే ఆస్తిని వేరే వారి పేరు మీద చేసి వారి ఘనత చాటుకున్న వైనం ను సూర్య ప్రతి నిధి వెలుగులోకి తీసుకొచ్చిన వైనం ఒకసారి పరిశీలిద్దాం..

- ఒకరు పై ఉన్న ఆస్తిని మరొకరిపై రిజిస్ట్రేషన్ : అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబర్పేట వార్డు నెంబర్ 7 లో శేశిరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి పేరు మీద ఉన్న ప్లాట్లను అలంపూర్ సబ్ రిజిస్టర్ అధికారులు 2024 ఐదో నెలలో దొంగ రిజిస్ట్రేషన్ చేసి అట్టి వారి పేరు మీద ఉన్న ప్లాట్లను మరొకరిపై లంచాలు పుచ్చుకొని రిజిస్ట్రేషన్లు చేశారని వారి సంబంధికులు బంధువులు సబ్ రిజిస్టర్ అధికారులపై

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం
29 నవంబరు 2024

## రిజిస్ట్రేషన్‌లో.. గోల్మాల్..

(మొదటిపేజీ తరువాయి)

మండిపడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గతంలో అనేక దొంగ రిజిస్ట్రేషన్లు చేశారని అలంపూర్ చౌరస్తా లోని కొంతమంది దొంగ రిజిస్ట్రేషన్ చేసుకొని అధికారులకు పెద్ద ఎత్తున మొట్టచెప్పారని ఆరోపణలు దండిగా వెల్లివెత్తుతున్నాయని అక్కడి ప్రజలు చర్చనీయాంశంగా తయారయింది. అదే అదునుగా చూసుకొని గతంలో ఉన్న ఓ మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ కు సంబంధించిన నాయకుడు కొంతమంది ప్లాట్లను అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకొని తాము ఆడిందే ఆట పాడింది పాటగా చేసుకొని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కొంతమందిని దాదాపు 14 రోజులపాటు జైలుకు పంపించి చేసిన వైనం ను కొంతమంది ఆ మాజీ ఎమ్మెల్యే పై సంబంధిత జైలుకు వెళ్లిన అధికారులు ప్రజలు వారిపై మండిపడుతున్నారు. ఈ తథాంగమంతా అలంపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది అధికారులు తమకు అందిందే ఆటగా మూడు పువ్వులు ఆరు కాయలుగా ఎంచుకొని తమను మోసం చేశారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

● దొంగ రిజిస్ట్రేషన్ లో అధికారుల అండదండాలు : అలంపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దొంగ రిజిస్ట్రేషన్ చేస్తూ ఒకరిపై ఉన్న ఆస్తులను మరొకరిపై చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ కోట్ల చుట్టూ సంబంధిత సబ్ రిజిస్టర్ అధికారులే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు అధికారులపై ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేసిన అధికారులు దొంగ రిజిస్ట్రేషన్ చేసి ప్రస్తుతం గద్వాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ కొంతమంది ప్లాట్ల యజమానులను కోట్ల చుట్టూ తిప్పుతున్నారని ఆరోపణలు వారిపై ఆరోపణలు వస్తున్నాయి.

● దొంగ రిజిస్ట్రేషన్ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం: ఉమ్మడి జిల్లా హెడ్ క్లర్క్ రాజు : ఒకరిపై ఉన్న ఆశలను మరొకరిపై చేసే అట్టి వారిపై విచారణ చేసి అధికారులపై చర్యలు తీసుకొని అలాంటి ఆస్తులను ఎవరు రిజిస్ట్రేషన్ చేయకూడదు వాస్తవాలను తెలుసుకొని రిజిస్ట్రేషన్ చేయాలి.

## విమర్శలకు ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలిలిఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పాండు



**వంగూరు మేజర్ న్యూస్.** ఇతర పార్టీ నాయకుల పై విమర్శలు చేసే ముందు బిఆర్ఎస్ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పాండు అన్నారు. ఆయన గురువారం మండలంలోని మిట్ట సద గోడు గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. గత వారం రోజుల కిందట కొండారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సాయిరెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడంతో బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సాయి రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీ నాయకులకు అంటగట్టి విమర్శలు చేయడం సరి కాదని సూచించడంతో దాని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై విమర్శలకు దిగడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. పూటకో పార్టీ మారే వ్యక్తులు నికార్సైన కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించడం గురిగింజ కింద సామెత వారికి వర్తిస్తుందని గుర్తించుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు బాలస్వామి ఆంజనేయులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో వెంకట్రాములు



కల్వకుర్తి మేజర్ న్యూస్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వెంకట్ రాములు తెలిపారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువతరం ఓట్లు ప్రగతికి మెట్లు అనే కార్యక్రమంలో భాగంగా 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట్రాములు మాట్లాడుతూ ఓటు అనేది ఎంతో అమూల్యమైనదని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు, ఓటు తోనే భావితరాలకు మార్పు వస్తుందని ఓటర్ పై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ నాయక్, కళాశాల ప్రిన్సిపల్ రామ్ రెడ్డి, ఏపిఎం లు వెంకటేష్, శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కిషన్ రావు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఉలిగుం డం కిషన్ రావు గురువారం తెలంగాణ బాపు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మాజీ సిఎం కేసి ఆర్ అయన ను శాలువాతో సన్మానించి అభినందించారు

## శిశు మరణాలపై సమీక్షా సమావేశం



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్. ఎస్కే .సిద్ధప్ప అధ్యక్షతన శిశు మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో డిఎంహెచ్ఓ మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లాలో "శిశు మరణాలు" జరగకుండా ఉండాలంటే వైద్య సిబ్బంది అందరూ గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు, శిశువులకు అన్ని రకాల వైద్య సేవలు క్రమం తప్పకుండా అందించాలని ఆదేశించారు. అదేవిధంగా శిశు మరణాలు జరగకుండా ఉండాలంటే పుట్టిన శిశువు కు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలని , ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారము ఇస్తూ తల్లిపాలు రెండు సంవత్సరాల వరకు తాగించాలని మరియు పిల్లలను చలికాలంలో వెచ్చగా ఉన్ని వస్త్రంతో కప్పి ఉంచాలి, ఐదు సంవత్సరాల వరకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి, అదేవిధంగా బాలింతకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్. రిజ్వానా తస్వీర్ మాట్లాడుతూ, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గృహ సందర్శన లో శిశువులు ఎవరైనా డయేరియా, నిమోనియా (తీవ్రమైన దగ్గు, వేగంగా శ్వాస తీసుకోవడం, పక్కటెముకలు ఎగరవేయడం, జ్వరము ఎక్కువగా ఉండటం) వ్యాధితో బాధపడుతూ ఉంటే అటువంటి శిశువులను సాధ్యమైనంత తొందరగా జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలని తెలిపారు. అదేవిధంగా ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తలు, తల్లిపాల గురించి, అనుబంధ ఆహారం గురించి, చేతుల పరిశుభ్రత గురించి, తల్లితండ్రుల పోషణ గురించి, ఓఆర్ఎస్ ద్రావణం గురించి, జింక్ మాత్రల గురించి, ఐ. ఎఫ్ .ఏ. సిరప్ గురించి, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చైతన్య, జిల్లా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శ్యామ్ డాక్టర్ నాగార్జున, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కే. మధుసూదన్ రెడ్డి, నరేంద్రబాబు, తిరుమలరెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

## రైతు పండగకు పెద్ద ఎత్తున రైతులను తరలించాలి - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 30వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించే రైతు పండగ, రైతు అవగాహన కార్యక్రమాలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతులను తరలించేందుకు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహబూబ్ నగర్ జిల్లాలో ఈనెల 29, 30 తేదీలలో రైతు అవగాహన, రైతు పండుగ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత రంగాలకు సంబంధించి వ్యవసాయ రంగంలో వస్తున్న ఆవిష్కరణలు, యాంత్రికరణ, విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు అన్నింటిపై రైతులకు శిక్షణతో పాటు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించేందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, సైంటిస్టులు, వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. ఇందుకు గాను జిల్లాలోని అన్ని మండలాల్లో గల రైతు క్లస్టర్ల నుండి రైతులను తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు, ఏపిఎం లు తమతమ మండలాలలోని క్లస్టర్ల వారిగా రైతుల జాబితాను సిద్ధం చేసి సకాలంలో కార్యక్రమానికి చేరుకునే విధంగా వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, భోజన సదుపాయాలను కల్పిస్తూ సురక్షితంగా సభకు తరలించాలని అన్నారు. రైతులను తరలించేందుకు ఆర్టీసీ విభాగం వారు అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, మండల స్థాయి వ్యవసాయ అధికారులు, ఏపీఎంలు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి - న్యాయ అవగాహనా సదస్సులో అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి



**అలంపూర్ మేజర్ న్యూస్** :అలంపూర్ తాలూకా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మరియు అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ ఆధ్వర్యంలో మండలములో బుక్కాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం న్యాయ అవగాహన కార్యక్రమంలో జడ్జి మిథున్ తేజ మాట్లాడుతూ విదాయర్థులు మాదకద్రవ్యాల, మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల కదలికలను పాఠశాలలో గమనిస్తూఉండాలని అన్నారు. న్యాయవాదులు మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రతి వ్యక్తి సమాజంలో ఎలా బతకాలో సూచించబడింది తెలిపారు. విద్యార్థి దశ నుండి రాజ్యాంగం కలిపించిన మౌలిక సుత్రాల పట్ల అవగాహన ఉండాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ న్యాయవాదులు తిమ్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి నాగరాజు యాదవ్, గజేందర్ గౌడ్ , ఆంజనేయులు , శ్రీనివాసులు, పాటశాల ప్రధానోపాద్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు, అనంతరం జడ్జి నీ శాలువాతో సత్కరించారు. ఉపాధ్యాయులు తమపాఠశాలలో న్యాయావగాహన కార్యక్రమం నిర్వయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## వ్యవసాయంపై అవగాహన కలిగించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏకంగా 8 లక్షల కోట్లు అప్పు చేసి ప్రభుత్వం అప్పుజెప్పిందని గత ప్రభుత్వం చేసిన అప్పులకు గడచిన పది నెలల్లో సుమారు 60000 కోట్లు వడ్డీ కిందనే చెల్లించడం జరిగింది అన్నారు. ఇలాంటి క్లిష్టమైన ఆర్థిక పరిస్థితుల్లో సైతం ప్రభుత్వం వచ్చాక రైతు రుణ మాఫీ చేసిందని తెలిపారు. ఇటీవల 18 వేల కోట్లతో రెండు లక్షల వరకు ఉన్న రైతు రుణాలను ఒకేసారి మాఫీ చేయడం జరిగిందన్నారు.

● రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ 2004 కంటే ముందు పాలమూరు జిల్లాలో పరిస్థితులు చాలా దుర్భరంగా ఉండేదని, 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాలమూరు జిల్లాలో బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిలసాగర్ వంటి నీటి పారుదల ప్రాజెక్టులను ప్రారంభించి కొంతవరకు పూర్తిచేయడం వల్ల జిల్లాలో సాగునీరు వచ్చిందన్నారు. దానిని కొనసాగించి ఇప్పుడు ప్రాజెక్టులు పూర్తి చేయడం తో పాటు, పాలమూరు రంగారెడ్డి ఫేజ్-2 ప్రారంభించి, కాలువలు అన్ని పూర్తి చేస్తే మరో 10 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జూరాల ప్రాజెక్టు పూడిక తో నిండిపోయిందని దానివల్ల ప్రస్తుతము 6 నుంచి 7 టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉంటుందన్నారు. జూరాల పూడిక తీయాలని గత ప్రభుత్వానికి విన్నవిస్తే పేద చెవిన పెట్టిందని, ప్రస్తుత ప్రభుత్వము త్వరలోనే జూరాలలో పూడిక తీసే కార్యక్రమం చేపడుతుందన్నారు దానివల్ల16 టీఎంసీల నీటిని నిల్వ చేసుకోవచ్చున్నారు.

● రాష్ట్ర వ్యవసాయ కమిషన్ అధ్యక్షుడు కోదండ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ఇంకా నెలన్నర రోజుల ముందే మహబూబ్నగర్ జిల్లాలో రైతు ను రాజు చేయడానికి వ్యవసాయ పండుగ జరుపుకోవడం జరుగుతున్నదని అన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వము వచ్చాక రైతును అన్నదాత అనే నినాదాన్ని ముందుకు తీసుకువెళుతుందన్నారు.

● రైతు పండగ కార్యక్రమ సభాధ్యక్షులు , దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు మూడు రోజులపాటు రైతులకు సేంద్రియ, ఆధునిక వ్యవసాయంపై ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ సంవత్సర కాలంలో 52 వేల కోట్లు రైతులకు వివిధ పథకాల కింద ఖర్చు చేయడం జరిగిందన్నారు. స్వయంగా రైతు బిడ్డ అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రైతుకు ఏ విధంగా అండగా ఉండి సహాయ సహకారాలు చేయాలో ప్రణాళికలు రూపొందిస్తున్నారని, 30 న ముఖ్యమంత్రి విచ్చేసి రైతులకు సంతోషకరమైన ప్రకటన చేసే అవకాశం ఉందన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి రైతులు భారీగా తరలి రావాలని కోరారు.

● మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందన్నారు. మార్కెట్లో సన్న రకానికి 3000 ధర పలుకుతుందని తెలిపారు. కొత్త ఆవిష్కరణలతో రైతులకు అవగాహన కల్పించి రైతును రాజు చేయాలని ప్రభుత్వం రైతు సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్వాగతోపన్యాసం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న రైతు పండుగలో రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ , రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి సెరికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ భాష ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, జిల్లా ఎస్పీ జానకి, డిసిసి బ్యాంక్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ,వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి , షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ వ్యవసాయ ,అనుబంధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిఆర్‌డిఓ ఓబులేష్



**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఓబులేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వారి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలన్నారు. అదేవిధంగా సోనా సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి వి రమేష్ ఏపిఎం చంద్రయ్య సిసి సువర్ణ వివోఏ రైతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలోని ఉల్పర గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. ప్రైవేటు వ్యాపారస్తులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. అదేవిధంగా సోనా సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీమోహన్ ఎంపీడీవో విజయభాస్కర్ ఏపీఎం చంద్రయ్య సిసి రామస్వామి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నర్మద గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మమ్మ కాశమ్మ వివో ఏ షబానా కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన : జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారి వల్లనే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ శ్రావుల గిరిధర్ అన్నారు. గురువారం రోజు కొత్తకోట పోలీస్ స్టేషన్ లో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కొత్తకోట సిఐ రాంబాబు గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను ప్రారంభించి ఆటో, తుఫాన్,లారీ, ప్రైవేట్ స్కూల్ బస్సుల డ్రైవర్లకు విద్యార్థులకు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు.ఎవరైనా యాక్సిడెంట్స్, హార్ట్ హటాక్, ఫిట్స , కరెంట్ షాక్ కు గురై నప్పుడు ఆ అత్యవసర సమయంలో అందించే యాక్సిడెంట్ ఫస్ట్ రెస్పండర్ శిక్షణ సిపిఆర్ఏ విధంగా చేయాలో డాక్టర్లచే అవగాహన కల్పించారు. అదేవిధంగా డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాఇంటరైస్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్, దీపమాదియా , కొత్తకోట సిఐ, రాంబాబు, కొత్తకోట ఎస్సై, మంజునాథ్ రెడ్డి, పెబ్బేరు ఎస్సై, హరిప్రసాద్ రెడ్డి, పెద్దమందడి ఎస్సై, యుగంధర్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై,రామకృష్ణ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆపరేషన్ మేనేజర్ సంతోష్ కుమార్ ఫ్రూట్ ఆఫీసర్ తేజ రూప్ సింగ్ ఉద్యోగులు, మరియు పోలీసు అధికారులు,సిబ్బంది, విద్యార్థులు, డ్రైవర్లు,తొదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి కోస్గిమున్సిపల్ కమిషనర్ నాగరాజు



**కోస్గి మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోస్గి మున్సిపల్ కమిషనర్ నాగరాజు సూచించారు. గురువారం నారాయణ పేట్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతిరోజు భోజన వేళల్లో తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని అన్నారు.వంటగదులను పరిశుభ్రంగా ఉంచేవిదంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి భోజనానికి ముందు చేతులను శుభ్రం చేసుకునే విదంగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వంటగదులు, పాఠశాల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయుల తో కలిసిభోజనచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది వున్నారు

## బీసీ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుల్లో రాణిస్తేనే భవిష్యత్తులో ఉజ్వల భవిత అందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వంటగది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్లను, వంట వండే పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సదవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలని, చదువుకుంటేనే భవిష్యత్తులో ఉజ్వల భవిత అందుతుందని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు . విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా మౌలిక వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. మోను ప్రకారం భోజనం అందించాలన్నారు.గురుకులానికి వచ్చే బియ్యాన్ని ముందుగానే పరిశీలించి నాణ్యతగా ఉంటేనే తీసుకోవాలని, బియ్యంలో పురుగులు, రాళ్లు ఉంటే వెంటనే తిరిగి పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు లేకుండా చూడాలని సూచించారు నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంపునకు కృషి చేయాలన్నారు.కలెక్టర్ తోపాటు తహసిల్దార్ జాకీర్ అలీ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరచుకోండి : సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి



**లింగాల మేజర్ న్యూస్:** రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరచుకొని మంచి లాభాలు గడించాలని సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల మాటలు నమ్మి మోసపోకుడదని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని వెల్లడించారు. రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకూడదని రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఉండే విధంగా మండలంలో 8 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో లింగాల అంబటిపల్లి, జిలుగుపల్లి, అవుసలికుంట గ్రామాలలో సింగిల్ విండో ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. మిగతా నాలుగు కొనుగోలు కేంద్రాలు మహిళ సమాఖ్య కు కేటాయించినట్లు వెల్లడించారు. దళారుల మాటలు నమ్మి మోసపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర ఇస్తున్న కొనుగోలు కేంద్రాలలో విక్రయించి అధిక లాభాలు గడించాలని రైతులకు సూచించారు. రైతులకు మద్దతు ధరగా ఈ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2320, బి గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2300 ప్రకటించిందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతన్నల ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రైతుల నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు సకాలంలో డబ్బులు అందే పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో పాండు, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం లాభదాయకం: - వ్యవసాయ రంగంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకటరెడ్డి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రైతులు సేంద్రియ ఎరువులు వాడి ప్రకృతి వ్యవసాయం చేస్తే లాభ ధాయకమని , రైతులు ఎవరిపై ఆధార పడ వలసిన పని లేదని అన్నారు వ్యవసాయ రంగంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. నవంబర్ 28 నుండి 30 వ తేది వరకు మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన రైతు పండగ కార్యక్రమానికి గురువారం వెంకట్ రెడ్డి హాజరై రైతు అవగాహన సదస్సులో ప్రసంగించారు. తన 50 సంవత్సరాల వ్యవసాయ అనుభవాలను రైతులకు విడమరచి చెప్పారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల అధిక దిగుబడి వస్తుందని, సేంద్రియ ఎరువులు వాడకం వల్ల తక్కువ దిగుబడి వస్తుందని రైతుల్లో ఉన్నది భ్రమ మాత్రమే అన్నారు. సేంద్రియ ఎరువులతో పండించిన పంటకు ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండు ఉందని, తాను పండిస్తున్న వరి ధాన్యం కిలో 150 రూపాయలకు కొనుగోలు చేస్తారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా విటమిన్ ఎ, బి12 వంటి విటమిన్లను జోడించి పంటను సాగు చేయొచ్చన్నారు. మట్టితో మట్టి పురుగు మందు తయారు చేయవచ్చని, ప్రకృతి వ్యవసాయం ఏవిధంగా చేయాలో రైతులకు వివరంగా వివరిస్తానని తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా మహిళా రైతు లావణ్య రమణా రెడ్డి మాట్లాడుతూ తాము ముందుగా రసాయన ఎరువులు వాడి వ్యవసాయం చేసేవారమని, పెట్టుబడి పోను కేవలం 11 రూపాయలు మిగిలిందన్నారు. రసాయన ఎరువులను నమ్మి ఉన్న 10 ఎకరాల భూమి అమ్ముకున్నమని తర్వాత ప్రకృతి వ్యవసాయం చేయడం ప్రారంభించామన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తూ అంతర పంటలు పండిస్తూ దాదాపు 30 రకాల పంటలు సాగు చేస్తున్నట్లు తెలిపారు. సేంద్రియ పంటను స్వయంగా మార్కెటింగ్ చేసి అమ్ముకుని లాభం పొందుతున్నమని, ఇప్పుడు 30 ఆవులు, అమ్మిన 10 ఎకరాల పొలాన్ని తిరిగి కొనుగోలు చేసి లాభసాటి వ్యవసాయం చేస్తున్నట్లు రైతులకు వివరించారు. కర్వెన రైతు తిరుపతయ్య మాట్లాడుతూ తాను అయిల్ పామ్ సాగు చేస్తున్నానని, నాలుగు సంవత్సరాలు ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించిందన్నారు.

# మూత్ర విసర్జనకు సరైన మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్న స్త్రీలు

**- ఐజ మండలంలో ఎటు చూసినా రవాణా సౌకర్యాలలో విఫలమవుతున్న అధికారులు**

**- వేలకు సరైన బస్సులు లేక కనీసం నీడ చాటున కూర్చుందాం అన్న మౌలిక వత్తులు లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు**

**- 6 గ్యారంటీలు దేవుడెరుగు ముందు ఉన్న గ్యారెంటీలు మౌలిక వసతులు ఏర్పాటు చేయండి అంటూ ప్రజలు వేడుకుంటున్నారు**



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండలంలో గత కొన్ని రోజులుగా సరైన వసతులు లేవని వార్తలు వైరల్ గా మారుతున్నాయి ఇదే సమయంలో ఎన్నో సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతున్న మహిళల సమస్యలను ప్రజల్లోకి తీసుకువచ్చిన యువత విషయాల్లోకి వెళితే ఐజ మండలం వెంకటాపురం గ్రామ స్టేజీలో ప్రయాణికులకు ముఖ్యంగా మహిళలకు ఏ సౌకర్యము లేదు, వృద్ధులు మహిళలు బాలింతలు ఈ గ్రామ స్టేజి నుండి ఎక్కడికైనా వెళ్లాలంటే గంటల తరబడి నిలబడి ఉండాల్సి వస్తుంది. మరుగుదొడ్లు కాదు కదా కనీసం కూర్చోవడానికి ఒక షెడ్డు కూడా లేదు ప్రయాణంలో మహిళలు నిత్యావసరాల కోసం దిక్కులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ రాకముందు ఆంధ్రప్రదేశ్ బస్సులు తెలంగాణ బస్సులు అటు కర్ణాటక బస్సులు మూడు రాష్ట్రాల బస్సులు పుష్కలంగా లభించేవి రవాణా సౌకర్యం లో ఉండేవి తెలంగాణ వచ్చిన తరువాత ఎగనామం పంగనామం అన్నట్టు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ వారు బస్సులను పూర్తిగా తగ్గించేశారు కర్ణాటక వారు అదే తంతు ఉన్న తెలంగాణ వారు డొక్కు డొక్కు బస్సులను వేశారు ఈ డక్ డొక్కు బస్సులు వచ్చే గంటలవరకు వేచి చూడలేక ప్రజల తల్లడిల్లిపోతూ కనీసం సేద తీరడానికి చిన్న పాటీ సెంటర్ కూడా లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బంది పడాల్సి వస్తుంది. అయ్యా ఎమ్మెల్యే అధికారులారా ఒకసారి మా వైపు చూడండి అంటూ ప్రజలు వేడుకుంటున్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు కానీ రాజకీయ నాయకుడు కానీ గ్రామాల్లో పర్యటించేటప్పుడు మహిళలకు కావలసిన ఆరు గ్యారెంటీలు కాకుండా కనీసం మౌలిక వసతులు ఏర్పాటుచేస్తే బాగుంటుందని ప్రజలు వాపోతున్నారు.

## మాలల సింహ గర్జన సభను విజయవంతం చేద్దాం : మాల మండల అధ్యక్షుడు బండారి బాలు



**మక్తల్ మేజర్ న్యూస్** డిసెంబర్ 1 పరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహగర్జన సభకు భారీ ఎత్తున మాల సోదరులు కదిలి రావాలని మక్తల్ మండల మాల మహానాడు అధ్యక్షుడు బండారి బాలు విజయవంతం చేద్దామని పట్టణ కేంద్రంలో వాల్ పోస్టర్ విడుదల చేసి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బండారి కథలప్ప, బండారి ఆనంద్, బండారి భీమేష్, బండారి రవి, బండారి మల్లేష్, బండారి పెద్ద మాదేవ్, బండారి చిన్న మాదేవ్, కొప్పుల ఉదయ్, బండారి కొత్త మాల రాజు, బండారి కొత్త మాల చెన్నప్ప, బ్యాగరి నరసింహ, బండారి మని, బండారి నాని, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు

## ఓటు వజ్రాయుధం లాంటిది -జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ అన్నారు. గురువారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదుపై అవగాహన కల్పించేందుకు డిఆర్డిఏ అధికారులు నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి శ్రీపురం చౌరస్తా వరకు రన్ నిర్వహించారు. అనంతరం నోడల్ అధికారి మాట్లాడుతూ 18 ఏళ్ల వయసుపై బడిన యువకులు ఓటు హక్కును పొందాలన్నారు. ప్రజలకు ఓటు అనేది ఒక వజ్రాయుధమన్నారు. ఓటుహక్కును రాజ్యాంగం మనకు కల్పించిన హక్కన్నారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ తహసిల్దార్ తబిత, ఎంపీడీవో కోటేశ్వరరావు, భాస్కర్ రెడ్డి డిఆర్డిఏ అధికారులు అరుణ దేవి సిబ్బంది పాల్గొన్నారు.

## దేశిటిక్యాల యుపిఎస్ పాఠశాలకు డ్యూయల్ డెస్క్ బెంచీల వితరణ



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** : నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని దేశిటిక్యాల యుపిఎస్ పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థి అయిన దూరెడ్డి లక్ష్మారెడ్డి దంపతులు తన తండ్రి కీర్తిశేషులు ధూ రెడ్డి జంగి రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాలకు 28 డ్యూయల్ డెస్క్ బెంచీలను విద్యార్థులకు వితరణ చేశారు. లక్ష్మ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి తల్లిదండ్రులకు మరియు గురువులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. విద్యార్థులు బాల్యం లోనే చెడు వెసనాలకు అలవాటుపడకుండా క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఉద్యోగంలో స్థిరపడొచ్చని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి ,ప్రధానోపా ధ్యాయులు శారద గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## "దీక్ష దివాస్" కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం - బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు

**అచ్చంపేట మేజర్ న్యూస్** : నేడు శుక్రవారం ఉదయం 9:00 గంటలకు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, కొల్లాపూర్ చౌరస్తా నందుబిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే లి"దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు సమయానికి విచ్చేయగలరు. కావున జిల్లా మరియు అచ్చంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్‌కు వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్** : లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని కోరుతూ డబుల్ బెడ్ రూమ్ పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ సీతారాం రావు కు వినతిపత్రం అందజేశారు. కల్వకుర్తిలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు సర్టిఫికెట్లు ఇచ్చి ఇల్లు అప్పచెప్పాలని అదనపు కలెక్టర్ ను కోరారు, లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి దాదాపు 18 నెలలు గడుస్తుందని, కలెక్టర్, ఎమ్మెల్యే చొరవతో పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయడం జరిగిందని వివరించారు, పేద ప్రజలు అద్దె ఇంట్లో ఉంటూ అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సర్టిఫికెట్లు అందజేసి లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు చేయాలని అదుపు కలెక్టర్ ను కోరారు, ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీను నాయక్, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నరసింహ, కోశాధికారి శ్రీనివాసులు, బాలకృష్ణ లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## సూర్య వార్తకు స్పందించిన అధికారులు



**ఐజ మేజర్ న్యూస్** : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో అపరిశుభ్రంగా పేరుకుపోయిన ముళ్ళకంచెలు చెత్త చెదారంను నిన్న వార్తా వచ్చిన కథనం మరియు ఆర్టీసీ యాజమాన్యం గద్వాల డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయితే ఆర్టీసీ యాజమాన్యం ఉన్నత అధికారులు వెంటనే స్పందించి గురువారం గద్వాల ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ బి.జోగమ్మ ఆధ్వర్యంలో జెసిబి ద్వారా ముళ్ళకంచెల్లను అయిజ మునిసిపాలిటీ వారు డోజర్ ద్వారా చెత్తాచెదారం ను తొలగించారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టి సారించి వెంటనే స్పందించిన ఉన్నత అధికారులకు ప్రయాణికులు ప్రజలు ధన్యవాదములు తెలుపుతు మరుగుదొడ్ల విషయంలో కూడా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించారు. వెంటనే స్పందించిన అధికారులు మరుగుదొడ్ల దగ్గర ఉన్న రుసుముల బోర్డులో న్యూస్ పేపర్స్ తో ముచ్చి వేసిన వారిని తీసివేసి బోర్డును కనిపించే విధంగా ఉంచారు. ఈ సంఘటనలతో ఐజ బస్టాండ్ నిత్యం పల్లెల నుంచి వందల మంది ప్రయాణికులు వస్తూ వెళ్తూ ఉంటారు వారందరికీ మంచి చేసిన చేసిన వార్త మిత్రులకు విలేకరులకు సోషల్ మీడియా వారియర్స్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లాలో సుదీర్ఘంగా పనిచేయడం సంతృప్తినిచ్చింది : బదిలీపై వెళ్తున్న డీఈవో గోవిందరాజులు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** : సుదీర్ఘకాలంగా నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లాలో పనిచేయడం తనకి ఎంతో సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళ్తున్న డిఇఓ గోవిందరాజులు అన్నారు. ఇటీవల నాగర్ కర్నూల్ డిఇఓ ను ప్రభుత్వం నారాయణపేట జిల్లాకు డీఈవోగా బదిలీ చేసిన విషయం తెలిసిందే. గురువారం నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి బాధ్యతల నుండి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను కలిసి రిలీవ్ అయ్యారు. కార్యాలయ సిబ్బంది డిఈఓ కార్యాలయంలో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు సిబ్బంది వివిధ సంఘాల నాయకులు పలువురు మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు నాగర్ కర్నూల్ జిల్లా విద్యా అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో కీలక పాత్ర పోషించారని, జిల్లాలో నిర్వహించిన బదిలీలు, పదోన్నతుల్లో ఎక్కడ ఎలాంటి తారతమ్యం భేదం లేకుండా నిర్వహించారని, మిగిలిన రెండు సంవత్సరాల ఉద్యోగ కాలం కూడా జిల్లాలో పనిచేసే రిటైర్డ్ అవుతారనే ఆశతో ఉన్నామని, వివిధ సంఘాల నాయకులు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాను విద్యాపరంగా అత్యున్నత స్థానంలో నిలిచేలా కృషి చేశారని మాట్లాడిన వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి, ఏసీ రాజశేఖర్ రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సుజాత, సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య, షర్ఫుద్దీన్, నూరుద్దీన్, మురళీధర్ రెడ్డి, శోభారాణి, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి పాండు, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం : ఎంపీడీవో ఆంజనేయులు



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. గురువారం మండల కేంద్రమైన లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మాక్ పోలింగ్ (నమూనా ఎన్నికలు) ఆకట్టుకుంది. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి విద్యార్థులకు ఎన్నికల విధానాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు ఎంఈఓ బషీర్ అహ్మద్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ఓటింగ్ విధానం, కౌంటింగ్ తుది ఫలితాల వెల్లడిపై విద్యార్థులకు అవగాహన ఎంఈఓ బషీర్ అహ్మద్ పర్యవేక్షణలో కల్పించారు. మాక్ పోలింగ్ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులలో ఓటర్లుగా, ఎన్నికల్లో పోటీదారులుగా, పోలింగ్ ఏజెంట్లుగా, ఎన్నికల సిబ్బందిగా విధులను నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్ నిర్ణీత గడువులోగా విజయవంతంగా ముగించారు. మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించారు. పదవికి ఎనిమిది మంది నామినేషన్ వేయగా ముగ్గురు నామినేషన్లు తిరస్కరించారు ముగ్గురు నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. ఎన్నికల బరిలో నిలిచిన ఇద్దరూ అభ్యర్థులైన అంజలి,మోహన్ లకు గుర్తులు కేటాయించి రహస్య బ్యాలెట్ విధానం ద్వారా పోలింగ్ నిర్వహించారు. పాఠశాలకు హాజరైన 428 విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుండే ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాల వద్ద విద్యార్థులైన ఓటర్లు బారులు తీరారు. ఎంతో సంయమనం పాటిస్తూ ఓటును వినియోగించుకున్నారు. మాక్ పోలింగ్‌ను పరిశీలించిన ఎంపీడీవో ఆంజనేయులు విద్యార్థులను అభినందించారు. విద్యార్థి దశ నుండే ఎన్నికల నిర్వహణ పై అవగాహన కల్పించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులే మన దేశ భవిష్యత్తు అని ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ గురించిన ప్రతి విషయాన్ని తెలుసుకున్న విద్యార్థులకు ఇది ఒక ప్రత్యేక అనుభవమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బషీర్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు

## మదనాపూర్ గురుకుల ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

### - అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ దృష్టి సారించాలి - బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**మదనాపురం మేజర్ న్యూస్** :మదనాపురం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని,ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మదనాపురం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ ప్రిన్సిపల్ మరియు విద్యార్థులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వనపర్తి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ మధ్యనే డైట్ మరియు కాస్మొటిక్ ఛార్జీలు 40% పెంచిందన్నారు. ఓ వైపు ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే... కొంత మంది అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. గతంలో కూడా రెండు సార్లు ఇలాంటి ఘటనలే జరిగాయని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ను కోరారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి విద్యార్థులకు మానసిక వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు వారంలో ఒకరోజు గురుకుల,సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అక్కడే నిద్రించే కార్యక్రమం చేపడితే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు వజగౌని వెంకటన్న గౌడ్, మహేందర్ నాయుడు,అంజన్న యాదవ్, గంధం నాగరాజు, శివ నాయక్, రాఘవేందర్ గౌడ్, గాలిగల్ల సాయిబాబ, శివశంకర్, గౌతమ్ శంకర్,శ్రీనివాస్ గౌడ్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అపరిశుభ్ర చిరుతిళ్ళతో పిల్లలలో అనారోగ్య సమస్యలు



**కోస్గి మేజర్ న్యూస్:** ఆరు బయట అపరిశుభ్రంగా కనిపించే చిరుతిళ్ళ వల్ల చిన్న పిల్లలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉన్నదని మీర్జాపూర్ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు వార్ల మల్లేశం సూచించారు.గురువారం కోస్గి మండలం మీర్జాపూర్ ఉన్నత పాఠశాలలో అపరిశుభ్ర చిరుతిళ్ళ తో అనారోగ్యాలు..అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకర్షించే రంగులతో అందమైన అలంకరణలతో విక్రయించే తిను బండారాలు తినడం మంచిది కాదని విద్యార్థులకు సూచించారు. వాటిలో ఎలాంటి పోషకాలు ఉండవని అనారోగ్యాన్ని కలిగించే పదార్థాలు మాత్రం ఎక్కువ మోతాదులో ఉంటాయని అన్నారు. ప్యాకెట్ రూపంలో అమ్మే తినుబండారాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనాలతో మరింత ప్రమాదం పొంచి ఉందని అన్నారు. ఆహార పొట్లాల పై ముద్రించే ప్రామాణిక నిబంధనలు గమనించాలని గడువు తీరిన వాటిని ఎట్టి పరిస్థులలో ఉపయోగించారాదని సూచించారు. అంతకుముందు విద్యార్థులు జంక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలపై వీడియో ప్రదర్శన తిలకి చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయులు త్రిగుణకర శాస్త్రి, సిద్ది రాములు, భానుప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధీక్షాదివస్ కు తరలిరండి
## - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి .లక్ష్మారెడ్డి

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** నేటి 29వ తేది శుక్రవారం న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న దీక్షాదివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి .లక్ష్మారెడ్డి గురువారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుంది అని తెలిపారు. కార్యక్రమానికి జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మండలం, మున్సిపాల్టికీ చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్,** మండలంలోని అల్లిపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి కి ఎంపికయ్యారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో పాల్గొన క్రీడాకారులు టి.అశ్విని 50 యం, టి.సుచిత్ర బ్రాడ్ జంప్ , కె.గణేష్ జావీలెన్ త్రో , అక్షయ 300 యం, జి. సింధుజ 100 యం విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించారు.డిసెంబర్ 1న మంచిర్యాల జిల్లాలో జరగబోయే 10వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పర్వీన్, విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్థులు, రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు అథ్లెటిక్స్ పోటీలలో రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించి మరెన్నో విజయాలు సాధించి గ్రామనికి, జిల్లాకు, రాష్టానికి మంచి పేరు తీసుకరావాలని గ్రామస్తులు కోరారు.

## నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై వీసీ కి వినతి



**మహబూబ్ నగర్ పీయు మేజర్ న్యూస్:** గురువారం పీయూ వీసీ శ్రీనివాస్ కు ఒప్పంద అధ్యాపకులు తమ సమస్యలు వరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.యూనివర్సిటీ ప్రారంభము నుండి చాలి చాలని వేతనాలతో అభద్రతా భావంతో కుటుంబాలను పోషించుకోవడం ఇబ్బందిగా ఉందన్నారు.ఎప్పటికైనా తమకు న్యాయం జరుగుతుందని పాలమూర్ విశ్వ విద్యాలయంలో విధులు నిర్వహిస్తున్నామని ఒప్పంద అధ్యాపకులు అన్నారు. సుమారు నాలుగు సంవత్సరాల నుండి కనీస వేతనాలు కూడా అమలు కావడ లేదు. ప్రస్తుతము పెరుగుతున్న నిత్యావసరాల వస్తువుల ధరలు దృష్టిలో ఉంచుకొని తక్షనామే వేతనాల పెంపుతోపాటు ఈ క్రింది సమస్యలు పరిష్కరించి మా జీవితాలలో వెలుగులు నింపాలని తెలిపారు. సుమారు నాలుగు సం? నుండి కనీస వేతనాలు అమలు ఈ ఎస్ ఐ అమలు,నాన్- టీచింగ్ ఉద్యోగకుల ఆర్డర్ కాపీలు, ఐ డి కార్డులు,పూర్తి వేతనం, నాన్-టీచింగ్ ఉద్యోగులు మరణిస్తే అయిదు లక్షల ఎక్స్ గ్రేషియా - అంతిమ సంస్కారాల ఖర్చులు 30 వేయిలు ఇచ్చుట గురించి. గత నాలుగు సం1 నుండి ఆగిన 12% పెంపుదల లేదా 6.0. నెంబర్ 60 ని అమలు పర్చుట గురించి (కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.

## ముగిసిన నూతన (బొొడ్రాయి)నాభిశిలా ప్రతిష్ఠాపన మహెూత్సవాలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని చాకల్ వాని పల్లి గ్రామంలో మూడు రోజులపాటు బొొడ్రాయి పండుగ అంగరంగా వైభవంగా జరిగింది. అర్చకులు వేద మంత్రాలతో హెూమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి నాభిశిలా (బొొడ్రాయి)ప్రాణ ప్రతిష్ట చేశారు.ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటిలో తీపి వంటలు చేసి నైవేద్యం సమర్పించారు.వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆడపడుచులందరూ రాగిచెంబు లో పవిత్ర జలం తీసుకొని బొొడ్రాయిని కడిగి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం పుట్టినింటి కడప కడిగి ఆశీర్వదించారు,వచ్చిన ఆడపడుచులందరికీ పుట్టింటి వారు సీర సారెలతో స్వాగతం పలికారు.చాలా రోజుల క్రింద పెల్లిళ్లు చేసుకొని అత్తారింటికి వెళ్లిన వారందరూ తిరిగి పుట్టింటికీ వచ్చి బొొడ్రాయి ప్రతిష్ఠాపన సందర్భంగా అందరం కలసి ఈ పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని,ఉమ్మడి కుటుంబాలుగా జీవిద్దామని ఆనందం వ్యక్తం చేశారు.

# భారత పశు సంరక్షణలో విప్లవాత్మక మార్పు

### - ప్రజా పాలన విజయోత్సవాల్లో పాలమూరు జెనెటిక్స్ స్టాల్ ఏర్పాటు
### - పాలమూరు జెనెటిక్స్ సర్వీసెస్ డైరెక్టర్ కే.కృష్ణారెడ్డి










**పాలమూరు మేజర్ న్యూస్:** భారత పశు సంరక్షణ కోసం పాలమూరు జెనెటిక్స్ సర్వీసెస్ సంస్థ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని ఆ సంస్థ డైరెక్టర్ కే కృష్ణారెడ్డి అన్నారు. పశు జాతి సంరక్షణ కోసం భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో పాలమూరు జెనెటిక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 30న ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా అమిస్తాపూర్లో ఏర్పాటుచేసిన రైతు దినోత్సవం సభలో పాల్గొనే రైతులకు అవగాహన కల్పించేందుకు తమ సంస్థ స్టాళ్లను ఏర్పాటు చేసిందన్నారు. గురువారం పాలమూరు జెనటిక్ సర్వీసెస్ సంస్థ ఎం.డి.కే. వెంకటరెడ్డి, డైరెక్టర్ రామ్ రెడ్డిలతో కలిసి స్టాల్లఏర్పాట్లనుపరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధునాతన ఇన్విట్రో ఫర్టిలైజేషన్, ఎంబ్రియో ట్రాన్స్ఫర్స్ వంటి సాంకేతిక పద్ధతులతో అత్యుత్తమ జన్యు లక్షణాలతో కూడిన ఆవులు,గేదెలను ఉత్పత్తి చేస్తున్నామన్నారు. పాలమూరు జెనెటిక్స్ సర్వీసెస్ ఫారంలో గిర్,సాహివాల్,కంక్రీస్, డియోని, ఒంగోలు, పుంగనూరు, ముర్ర,జాఫ్రా బాది వంటి ప్రముఖ స్వదేశీ జాతులు, క్రాస్ బ్రీడ్ జంతువులు ఉన్నాయన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద నిర్వహించే జాతి వేగవంతమైన కార్యక్రమం చేపట్టే ఏకైక సంస్థగా గెలిచిందన్నారు. పంజాబ్ హర్యానా గుజరాత్ చత్తీస్గడ్ రాష్ట్రంలో అత్యుత్తమ సేవలందించి గుర్తింపు పొందిందన్నారు. దూర ప్రాంతాల నుండి జాతీ పశువులను కొనుగోలు చేయడం రైతులకు సవాలుగా మారిన నేపథ్యంలో తమ సంస్థ అందించే సేవలు రైతులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. రైతుల తమ సొంత జంతువులను ఎంబ్రియోతో గర్భధారణ చేయడం వల్ల వారు ఉండే గ్రామంలోనే అధిక పాలు ఇచ్చే జంతువులను పొందవచ్చన్నారు. ప్రసిద్ధి పొందిన జెర్సీ ఆవుల తక్కువ సహజ సామర్థ్యం, వాతావరణ సమస్యలను దృష్టిలో ఉంచుకొని స్థానిక వాతావరణానికి తగిన కొత్త జాతులను అభివృద్ధి చేస్తుందన్నారు. పశు సంరక్షణలో మెలకువలు నేర్పేందుకు, రైతులకు అధిక ఆదాయాన్ని పెంచడం వంటి లక్ష్యంతో ముందుకు సాగుతుందని, గుమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని రైతులందరూ ప్రజా పాలన రైతు దినోత్సవం లో పాల్గొని తమ కంపనీ ఏర్పాటుచేసి స్టాల్లను సందర్శించి మరిన్ని విషయాలు తెలుసుకోవాలని కోరారు

## రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి - జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సేకరించిచే ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ఎప్పటికప్పుడు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో వరి ధాన్యం కొనుగోలు, వాటి చెల్లింపులు విషయమై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 30వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతుల పండుగ కార్యక్రమానికి ముందే ఇప్పటి వరకు సేకరించిన ధాన్యానికి 30వ తేదీలోపు డబ్బులు రైతుల ఖాతాలకు జమ అయ్యేటట్లు ఆన్ లైన్ ప్రక్రియ ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ఆన్ లైన్ నమోదులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేందుకు లారీలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వరి ధాన్యం సేకరణ త్వరితగతిన చేపట్టి పూర్తిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, అడిషనల్ పిడి నర్సింలు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - రైతులను నట్టేట ముంచింది కేసీఆరే
### - అప్పుల రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న సీఎం రేవంత్ రెడ్డి
### - ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం మాయ మాటలతో పది సంవత్సరాలు పబ్బం గడిపిందే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సరిగ్గా నెరవేర్చలేదని, రైతులను నట్టేట ముంచింది గత కెసిఆర్ ప్రభుత్వమేనని మండిపడ్డారు, అధికారం కోల్పోవడంతో జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు ప్రభుత్వంపై చేయడం సిగ్గుచేటు అన్నారు, పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు, మాట ఇస్తే పడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో రుణమాఫీ ఎందుకు చేయలేదో సమాధానం చెప్పాలని ఆయన పేర్కొన్నారు, సాంకేతిక కారణాలతో కొందరికి రుణమాఫీ కాలేదని ఈ నెలలో ఆ ప్రక్రియ పూర్తిచేసే పనిలో ప్రభుత్వం ఉందని, రుణమాఫీ కానీ రైతుల లిస్టు కూడా వచ్చిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, రైతులు ఎలాంటి అపోహలకు గురికా వద్దని, రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు, రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు, మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన జైపాల్ యాదవ్ కల్వకుర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. చేయని పనులు చేసినట్లు చెప్పుకోవడంలో సిగ్గుచేటు అన్నారు, వంద పడకల ఆసుపత్రిని ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ కు ఎందుకు పాల్పడ్డావో ప్రజలకు చెప్పాలని జైపాల్ యాదవ్ ను ఎమ్మెల్యే ప్రశ్నించారు, కాంగ్రెస్ పాలనలో నిర్మించిన ప్రాజెక్టులు ఈనాటికి చెక్కుచెదరలేదని బిఆర్ఎస్ పాలనలో నిర్మించిన ప్రాజెక్టులు కళ్ళ ముందే కూలిపోవడం వారి పనితనానికి నిదర్శనమని ఎద్దేవ చేశారు. అప్పుల పాలైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాడిలో పెడుతున్నారని పేర్కొన్నారు, రోజుకు 18 గంటలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు, ఈనెల 28, 29, 30 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లాలోని భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామంలో జరుగుతున్న రైతు పండుగకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు, కల్వకుర్తి నుండి పెద్ద సంఖ్యలో రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, మల్లేపల్లి జగన్, భూపతిరెడ్డి, జిల్లెల్ల రాములు, సంజీవ్ కుమార్ యాదవ్, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, రేష్మ బేగం, కౌన్సిలర్ రవీందర్, బాలు నాయక్, శ్రీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ యువజన నాయకులు పడకంటి వెంకటేష్, దున్న సురేష్ ఉన్నారు.

## జనవిజ్ఞాన వేదిక చెకుముకి టెస్టులు ఎంతగానో ఉపయోగపడతాయి
### - జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే జన విజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్టులు దోహదపడతాయని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో చెకుముకి సంబరాలు 2024 కార్యక్రమం నిర్వహించగా అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చెకుముకి సంబరాలు 2024 క్వశ్చన్ బుక్ లెట్ ను ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే జన విజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్టులు దోహదపడతాయన్నారు. ప్రజలను చైతన్యం చేయడంలో జన విజ్ఞాన వేదిక ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సభ్యులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వడ్డేమాన్‌లో ఈనెల 30న శనేశ్వర స్వామి వ్రతాలు, కార్తిక వనభోజనలు

**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీసార్థసప్త జేష్ట మాత సమేత శనీశ్వర దేవాలయంలో ఈనెల 30న కార్తీకశనివారం మాస శివరాత్రి నాడు ఉదయం 10గంటలకు సామూహిక శనేశ్వర స్వామి వ్రతాలు,కార్తీక వనభోజనాలు,శనీశ్వర స్వామికి సామూహిక తిలతైల అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు శనేశ్వర ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమటం విశ్వనాథ శాస్త్రి తెలిపారు.కార్తీక మాసం చివరి శనివారము చతుర్దశి అమావాస్య తిథి ఉండడంతో శని గ్రదోష నివారణకు శనేశ్వర వ్రతాలు చేయడం విశేష ఫలితాన్నిస్తుందన్నారు.భక్తులు తమవెంట రెండు టెంకాయలు,పూలు, పండ్లు,తెచ్చుకోవాలని, 257 రూపాయల50 పైసలు రుసుము చెల్లించాలని, ఆలయానికి 9గంటల వరకు చేరుకోవాలనివారు సూచించారు.భక్తులకు స్నానానికి, త్రాగుటకు నీటి వసతి, అనంతరం మధ్యాహ్నం భోజన వసతి ఉన్నట్లు తెలిపారు.వ్రతంలో పాల్గొనే భక్తులు 9440231325, 8186821212 సెల్ నంబర్లో సంప్రదించాలన్నారు.

## మాలల సింహగర్జన గోడపత్రిక విడుదల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్ లో డిసెంబర్ 1న నిర్వహించనున్న మాలల సింహ గర్జన సభ గోడపత్రికను గురువారం కల్వకుర్తి పట్టణంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంబాల సుధాకర్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మాల మహానాడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ మాణిక్యాల చెన్నయ్య ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ సంఘటితంతోనే హక్కులు సాధించుకోగలుగుతామని తెలిపారు. సభకుపెద్ద ఎత్తున మాలులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం నాయకులు జెట్టి శ్రీనివాసులు, కూన సుధాకర్, శివ శంకర్, నాయకులు రాం పర్వతాలు, రావుల చెన్నకేశవులు, సామ శేఖర్, పంబల చంద్రశేఖర్, చింత రవి, నరేందర్, రాము, రావుల శ్రీనివాసులు, కుమార్, స్వామినాథ్, రామకృష్ణ, నరేష్, మల్లేష్, మురళి, మనీ తదితరులు ఉన్నారు.

## రెండో ఏఎన్ఎంల అదనపు పోస్టులు పెంచాలి - తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్



**పాలమూరు మేజర్ న్యూస్:** గత ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ను సవరించి రెండో ఏఎన్ఎం పోస్టులు పెంచాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ అన్నారు.సెకండ్ ఏఎన్ఎం పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సూపరిండెంట్ కు నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ ఏఎన్ఎం పోస్టులు పెంచాలని డిసెంబర్ 2న కమిషనర్ కార్యాలయం ముట్టడించబోతున్నట్లు తెలిపారు. రెండో ఏఎన్ఎంలకు ఉద్యోగ భద్రత లేదని, శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మానవత దృక్పథంతో పోస్టులను పెంచి డిసెంబర్ 28 వరకు ప్రిపరేషన్ హాలిడేస్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో రెండో ఏఎన్ఎం ఏఐటియుసి యూనియన్ జిల్లా నాయకురాలు గిరిజా రెడ్డి జయమ్మ, వెంకటేశ్వరమ్మ, అరుణ, హేమలత, సుజాత, మహేష్ పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జన గోడపత్రికను విడుదల



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ఆవరణలో మాలల సింహగర్జన గోడ పత్రికను మాలల చైతన్య సమితి ఆధ్వర్యంలో విడుదల చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూలే కేశవులు హాజరై మాట్లాడుతు హైదరాబాద్ జింకన మైదానం లో జరిగే డిసెంబర్ 1న మాలల సింహ గర్జనకు లక్షలాది మాలలతో హైదరాబాదును దిగ్బంధం చేయుటకు మాలలు స్వచ్ఛందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేయాలనుకుంటే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 సవరణ చేసినప్పుడే వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పి శ్రీనివాసులు జిల్లా అధ్యక్షులు గడమల్ల రాంగోపాల్ ఉపాధ్యక్షులు ఇమ్మడి సైదులు ప్రధాన కార్యదర్శి వేటూరి రాజు సహకార దర్శి యశోద రాంబాబు ప్రచార కార్యదర్శి వేటూరి రాజు అధికార ప్రతినిధి మాసయ్య గట్టు శివ ఎద్దుల సురేందర్ బ్యాగరి శాంతయ్య తదితరులున్నారు

## ఆహార కమిటీ సభ్యులు తిన్నాకే విద్యార్థులకు భోజనం వడ్డించాలి

### - జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వసతి గృహాలలో ఆహార కమిటీ సభ్యులు తిన్నాకే విద్యార్థులకు భోజనం వడ్డించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. గురువారం ఉదయం గోపాల్ పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల, బాలుర వసతి గృహాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి వసతి గృహ సంక్షేమ అధికారి, ఆహార కమిటీ సభ్యులు తిన్నాకే విద్యార్థులకు భోజనం వడ్డించేల చర్యలు తీసుకోవాలని అన్నారు. వసతి గృహాలకు సరఫరా అయ్యే బియ్యం కూరగాయలు ఇతర సరుకుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దు అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని భోజనానికి ముందు తర్వాత సబ్బుతో చేతులు కడుకోవాలని వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు త్రాగడానికి వంట చేయడానికి ఫిల్టర్ నీటిని మాత్రమే ఉపయోగించాలని వంటగది ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని వసతి గృహ సిబ్బందికి సూచించారు. స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలని వాటిలో ఆహార కమిటీ సభ్యులు సంతకాలు ఉండాలని ఆదేశించారు. రిజిస్టర్ నిర్వహణ సరిగా లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఆహార నాణ్యత బాధ్యతా వసతి గృహ సంక్షేమ అధికారులదే అని తేడ వస్తే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు శ్రీమతి ఎం. జీవిత, ఏస్. రమేష్ గౌడ్ వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వనపర్తిలో జరిగే దీక్ష దివస్ విజయవంతం చేద్దాం : బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్

**రేవల్లి మేజర్ న్యూస్ :** వనపర్తిలో శుక్రవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ రేవల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం లొ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర నాయకత్వ ముఖ్య నాయకులు కే.టీ.ఆర్ ఆదేశానుసారంగా దీక్ష దివస్ ఉద్యమ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కె.సి.ఆర్ 2009 నవంబర్ 29న ప్రత్యేక తెలంగాణ కోసం ఆనాడు చేపట్టిన దీక్ష మళ్లీ గుర్తుకు వచ్చేలా శుక్రవారం 29న దీక్ష దివస్ ను బి.ఆర్.ఎస్ పార్టీ నిర్వహించనున్నది. ఆనాడు ఆంధ్ర వలస పాలకుల తో ఎదుర్కొన్న వివక్షపై, నీటి కోసం, స్థానిక అధికారం, స్వరాష్ట్రం కోసం కె.సి.ఆర్ ప్రత్యేక తెలంగాణ పోరాటం చేశారు. ఇప్పుడు మరో పోరాటం చేసేందుకు బి.ఆర్.ఎస్ నాయకులు పెద్ద ఎత్తున కదిలి రావాలని సూచించారు. నేడు పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా అనే రకాల స్కీములతో మభ్యపెడుతూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అసమర్థ పాలన చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆనాడు చేసిన కె.సి.ఆర్ ఉద్యమమే నేడు మనమందరం చీమలదండోలే కదిలి దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ సేనాపతి,పార్టీ మండల్ అధ్యక్షుడు రఘురామ రావు,మండల నాయకుడు శివరాం రెడ్డి,బాలేశ్వర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## బీడీ కార్మికులకు రూ.4016 భృతి ఇవ్వాలి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ ,** బీడీ కార్మికులకు రూ.4016 కార్మిక భృతి ఇవ్వాలని టి ఎఫ్ టి యు అనుబంధ సంఘమైన తెలంగాణ బీడీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి ,యాదగిరి డిమాండ్ చేశారు.గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 30న జిల్లాకు వస్తున్న రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కి కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులసమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించుకున్నామని. అందుకు అనుమతి కోరుతూ జిల్లా ఎస్పీ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. పోలీస్ శాఖ నుండి సానుకూలంగా నిర్ణయం వస్తుందని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.మా యూనియన్ నుండి ముఖ్యమంత్రి కి చేస్తున్న విజ్ఞప్తి బీడీ పరిశ్రమపై ఆధారపడ్డ కార్మికులందరికీ కూడా కార్మిక భృతి చెల్లించాలని, జిల్లాలో సుమారు పదివేల మంది బీడీకార్మికులు బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని వీరికి అనారోగ్య సమస్యలు ఏర్పడితే ప్రవేట్ హాస్పిటల్ పై ఆధారపడే పరిస్థితి ఉంది . మండల కేంద్రంలో 100 పడకల సూపర్ స్పెషాలిటీ కార్మిక హాస్పిటల్ నిర్మించాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు.పీఎఫ్ లో టెక్నికల్ సమస్యలు పరిష్కరించి కార్మికులు పీఎఫ్ లో జమ చేసిన డబ్బులు కార్మికులకు అదే విధంగా చూడాలని, పని మానేసిన కార్మికులకు, చనిపోయిన కార్మిక కుటుంబాలకు చట్టప్రకారం గ్రాటివిటీ ఇచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. బీడీ కార్మికులందరికీ 150 గజాల ఇంటి స్థలం మంజూరు చేసి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కార్మికుల ఈ న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళుటకు సహకరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సంఘం నాయకులు బొజ్జన్న, బాబు, దానియేలు ,చెన్నప్ప లు ఉన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎంపీడీవో ఆంజనేయులు



**లింగాల ,మేజర్ న్యూస్:** మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. గురువారం లింగాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎంఈఓ బషీర్ అహ్మద్ తో కలిసి సందర్శించారు. వంటగది పరిసరాలు, వంటకు ఉపయోగించే సరుకులను పరిశీలించి వంట ఏజెన్సీ లకు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ మెనూ ప్రమాణాలు కలిగిన వంట సామాగ్రినీ వినియోగించాలని నిర్వాహకులకు సూచించారు. వంటగది పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కూడిన ఫుడ్ కమిటీ సభ్యులు తిన్న తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం విద్యార్థులు వాడుకునే బోర్వెల్ ను పరిశీలించారు.పాఠశాల ఆవరణలో గల మరుగుదొడ్లు మూత్రశాలలను పరిశీలించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ పరంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బషీర్ అహ్మద్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పోల మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డును జారీ చేయాలని కలెక్టర్ కి వినతి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ఉర్దూ వాకింగ్ జర్నలిస్ట్ యూనియన్ నారాయణపేట ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలిసి మండల స్థాయిలో ఉర్దూ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డును జారీ చేయాలని జిల్లా అక్రిడిటేషన్ కమిటీలలో యూనియన్ ప్రతినిధిని చేర్చాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతూ గతంలో మాదిరిగానే మండల స్థాయిలో ఉర్దూ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందించాలన్నారు. జీఓ 239కె సవరణ కోసం యూనియన్ హైకోర్టుకు విజయవంతమైన ప్రాతినిధ్యాన్ని సమర్పించగా. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఉస్మాన్ ఒబైదుల్లా ముజాహిద్ సిద్దిఖీ (రాజకీయ ప్రతినిధి), అర్షద్ ఫైసల్ (రాష్ట్రీయ సహారా ప్రతినిధి), ముహమ్మద్ జహీరుద్దీన్ సూఫీ (మున్సిఫ్ ప్రతినిధి), అబ్దుల్ రహీమ్ (మున్సిఫ్ టీవీ ప్రతినిధి) , మిస్టర్ ముహమ్మద్ హుస్సేన్ మార్కి (డెక్కన్ నాయకుడు ప్రతినిధి) , హఫీజ్ ముహమ్మద్ తాకి (ఎటిమాడ్ ప్రతినిధి), ముహమ్మద్ నవాజ్ తాజ్ (మున్సిఫ్ టివి ప్రతినిధి), రహ్మతుల్లా ఖురేషి, అబ్దుల్ రహీమ్, ముహమ్మద్ సల్మాన్ మరియు ఉన్నారు. తదితరులు హాజరయ్యారు.

## మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాల సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద



**మాగనూరు మేజర్.** మాగనూర్ జడ్పీ ఉన్నత పాఠశాల లో నెలకొన్న మధ్యాహ్న భోజనం విషయంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద గురువారం మధ్యాహ్నం సందర్శించారు. మధ్యాహ్న భోజనం కలుషితమైన వివరించడంపై ఉపాధ్యాయులతో మాట్లాడారు వారం రోజుల వ్యవధిలో మూడుసార్లు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనడంపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజన విషయంలో వంట ఏజెన్సీ మహిళలు బియ్యం శుభ్రం చేయకపోవడం వల్లనే అస్వస్థకు గురైనట్లు విద్యార్థులు ఆమెకు వివరించారు. అంతకుముందు భోజనానికి సంబంధించిన బియ్యం పరిశీలించారు. గురువారం వంట చేసిన వారితో మాట్లాడారు భోజనానికి తెచ్చిన బియ్యం బాగున్నాయని అంతే బాగా విద్యార్థులకు వండి వడ్డించాలని సూచించారు. అస్వస్థతకు గురైన విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. అస్వస్థకు గురైన రోజు బయట దొరికే చిరుతిళ్లు తిన్నట్లు విద్యార్థులు తెలిపారు. పాఠశాల ప్రహరీకి అనుకొని చిరు వ్యాపారాలు చేసే వారిని అక్కడనుంచి తొలగించాలని గ్రామ పెద్దలు ఆమెకు సూచించారు. గ్రామంలోని మీరే వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సహకరించాలని ఆమె తెలిపారు కార్యక్రమంలో ఎంఈఓ అనిల్ గౌడ్ ఇన్చార్జి హెచ్ఎం కళావతి కాంగ్రెస్ నాయకులు ఆనంద్ గౌడ్ శ్రీనివాసులు ఆర్డిఓ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## కౌకుంట్లలో ప్రజా పాలన కళా యాత్ర



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ప్రజా పాలన కళాయాత్ర కౌకుంట్ల మండల కేంద్రంలోని మరియు పేరూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ ఆటపాటలతో రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా మహాలక్ష్మి పథకం, ఆర్టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 కు ఫ్రీ కరెంట్ ,ఇందిరమ్మ ఇల్లు,తదితర పథకాలపై వివరించారు. కౌకుంట్ల మండల పరిధిలోని పేరు గ్రామంలో నిర్వహించిన కళాజాత ప్రదర్శనలో గ్రామ ప్రజలు, మహిళలు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు విజయ్ కాంత్, జయప్రకాష్, అశోక్ చారి, బి లక్ష్మణ్, సంతోష, పద్మ ఫ్రాన్ క్లీన్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ప్రతినిధులకు సన్మానం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** నూతనంగా ఎన్నికైన జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి లను స్థానిక ఎం.ఆర్ సి భవనం వద్ద ఎంఈఓ మంజులా దేవి శాలువా పూలదండలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో నాయకులు అల్వాల్ రెడ్డి, కోనేటి నరసింహులు, పరమటయ్య, బికెఆర్, కౌన్సిలర్లు రఘురాం గౌడ్, చైతన్య చౌహన్, కోట్ల ప్రశాంత్ రెడ్డి, ఉమా శంకర్ గౌడ్, ఎం ఆర్ సి శ్రీనివాసులు, వాచ్య నాయక్, భాస్కర్, రామస్వామి పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆశన్న ఆర్థిక సహాయం



**నవాబుపేట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో ఫాతిమా బేగం 30సం. వయస్సు అకాల మరణానికి చింతిస్తూ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేతికొప్పుల ఆశన్న 4000 రూపాయలను, ఫాతిమా బేగం అంతిమ సంస్కారానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాళ్లకు తనకు తోచినంత సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చాకలి చెన్నప్ప, గులఆంజనేయులు, సర్వర్ పాషా, చాంద్ పాషా, పెద్దపకీరయ్య, మాల పెంటయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు జామీయ మజీద్‌లో ధార్మిక సభ



**పాలమూరు మేజర్ న్యూస్:** హైదరాబాద్‌లోని ప్రసిద్ధ యూని వర్సిటీ జామీయ నిజామియా ఫౌండర్ హజ్రత్ మహ్మద్ అన్వారు ల్లా ఫారూఖి రహమతుల్లా అలై 110వ ఉర్సు వేడుకలను పురస్కరించుకొని నేడు జిల్లా కేంద్రంలోని జామీయ మజీద్‌లో రాత్రి 6 గంటలకు ధార్మిక సభ నిర్వహిస్తున్నట్లు పలువురు మతపెద్దల ఆధ్వర్యంలో గురువారం పోస్టర్ విడుదల చేశారు. 150 ఏళ్ల చరిత్ర గల యూనివర్సిటీలో చదివిన వేలాది మంది విద్యార్థులు దేశంతోపాటు ప్రపంచంలోని పలు దేశాల్లో ధార్మిక సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జామీయ నిజామియా ప్రొఫెసర్లు మౌలానా సయ్యద్ సఫీర్ అహ్మద్, డాక్టర్ ముఫ్తి జియావుద్దీన్ ధార్మిక సందేశాలు ఇస్తారని తెలిపారు. పోస్టర్ విడుదల చేసిన వారిలో జామీయ మజీద్ ఇమామ్ మహ్మద్ ఇస్మాయి ల్, మౌలానా ఖాజా ఫైజోద్దీన్, మౌలానా మొహసిన్ పాష ఖాద్రీ పాల్గొన్నారు.

## ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌గా సంతోష్ కుమార్



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ గా పి.సంతోష్ కుమార్ గురువారం నియమితులయ్యారు. రంగారెడ్డి జిల్లా రీజియన్ డిప్యూటీ ఆర్ఎం గా పనిచేస్తున్న ఆయన ఆర్ ఎం గా పదోన్నతి పై మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీపై వచ్చారు.ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న శ్రీదేవి హైదరాబాద్ ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో ఐటి విభాగంలో చీఫ్ ఇంజనీర్ బదులీ అయ్యారు. సంతోష్ కుమార్ వచ్చే వారంలో విధుల్లో చేరనున్నట్టు తెలిపారు.

## బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో.

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని బాలికల వసతి గృహాన్ని గురువారం మండల ఎమ్మార్వో మురళి గౌడ్ తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వసతి గృహంలో గల బాలికలను హాస్టల్లో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా వసతి గృహంలో వంటకు ఉపయోగించే సరుకులను మరియు బియ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్తో మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారాన్ని అందజేయాలని, సూచించడం జరిగింది. ఎం ఆర్ ఓ మురళి గౌడ్,ఆర్ ఐ రాధాకృష్ణ వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మాలల సింహగర్జన గోడప్రతుల ఆవిష్కరణ



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** కారుకొండ గ్రామంలో, డిసెంబర్ 1న, హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాల సింహగర్జన గోడప్రతులను నిన్న మాల మహానాడు మహబూబ్ నగర్ జిల్లా యువత అధ్యక్షులు బ్యాగరి శేఖర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ కావలి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ డిసెంబర్1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాల సింహగర్జనను తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మాలలు అందరూ హాజరై గర్జనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నవాబుపేట్ మండల గౌరవ అధ్యక్షులు పత్తి నర్సింలు, మండల మాల మహానాడు ప్రధాన కార్యదర్శిగా పంబాల నందకిషోర్, బ్యాగరి శ్రీనివాసులు, మాలమహానాడు జిల్లా ప్రచార కార్యదర్శి బ్యాగరి చేన్నయ్య,కావలి రాజశేఖర్, ప్రవీణ్, మల్లేష్, రమేష, శ్రీను, చింటూ, కావలి వెంకటయ్య, చంద్రశేఖర్, శేఖర్, విష్ణు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక వెనుక పాటు గురైన వాళ్లందరికీ దళిత హూదా వర్తింప జేయలి

### - ఆల్‌మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూఖ్ హుస్సేన్



**పాలమూరు మేజర్ న్యూస్:** సామాజికంగా, ఆర్థిక, విద్యా పరంగా వెనుక బాటుకు గురైన వాళ్ళందరికీ దళిత హోదా కల్పించాలని ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూఖ్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మతపరంగా చూడకుండా వెనుకబాటుకు గురైన ప్రజల ఆర్థిక జీవన విధానాన్ని చూడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అన్ని మతాలకు సమాన హక్కులు,హోదా, అవకాశాలను కల్పించిందని తెలిపారు. మెజార్టీ మతస్తులకే దళిత హోదా కల్పించడం రాజ్యాంగ సూత్రాలను విస్మరించడం లాంటిది అని తెలిపారు. విద్య, ఆర్థిక, రాజకీయ, సామాజిక వంటి అన్ని రంగాల్లో వివక్షతకు గురైన వారిని గుర్తించి న్యాయం చేయాలని ప్రకటనలో కోరారు.

## రైతు సదస్సులో మండల కాంగ్రెస్ నాయకులు



**నవాబుపేట మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ దగ్గర రైతులకు ఆధునిక వ్యవసాయంపై సదస్సు కార్యక్రమానికి హాజరైన, నవాబుపేట్ అగ్రికల్చర్ ఏవో కృష్ణ కిషోర్,మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోవళ్ళ రాజశేఖర్,ధర్పల్లి గ్రామ అధ్యక్షుడు మచ్చేందర్, ఈసందర్భంగా యువత మండల అధ్యక్షులు బోవళ్ళ రాజశేఖర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుకూలంగా వ్యవసాయం చేసే పద్ధతిపై రైతులకు ఎంతో అవగాహన కలిగించే ఆధునిక పరికరాలు, సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించే కార్యక్రమం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు ఎంతో మేలు కలిగించే విధంగా ఉంది అన్నారు.

## రైతు అవగాహన సదస్సుకు బయలుదేరిన మండల కాంగ్రెస్ నాయకులు రైతులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ లో జరిగే రైతు అవగాహన సదస్సు పరనాపురం మండలం నుండి వివిధ గ్రామాల రైతులను కాంగ్రెస్ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ ఆధ్వర్యంలో బయలుదేరారు. మండల ప్రధాన కార్యదర్శి జగదీష్,రామకృష్ణ, డైరెక్టర్లు విజయ్, వెంకటేష్ నాయక్, మాజీ ఎంపిటిసి కురుమన్న, మాజీ సర్పంచ్ కొండన్న కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు మరియు ఉప కులాలకు న్యాయం చేయండి

### - ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొప్పలి వెంకటేష్



**మాగనూరు మేజర్ న్యూస్ :** మాదిగల ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణ చేయాలి. గత ముప్పై సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాలు చేసి ఎన్నో కమిటీలు వేస్తూ కాలయాపన చేసి 30 సంవత్సరాల తర్వాత సుప్రీంకోర్టు తీర్పు ను అనుసరించి రాష్ట్రాల వారిగా వర్గీకరణ చేసుకోవచ్చని అనుకూలంగా వచ్చింది.న్యాయమైన డిమాండ్ అన్ని సుప్రీం కోర్టు ఆగస్టు 1 న తీర్పు ఇచ్చినా వర్గీకరణ కాకపోవడం చాలా దురదృష్టకరం.మాకు ఎవరు వ్యతిరేకం కాదు మా వాటా మాకు ఇవ్వలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొప్పలి వెంకటేష్ కాంగ్రెసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహిళలు చైతన్యం కావాలి



**జడ్చర్ల మేజర్ న్యూస్:** మహిళా చైతన్యమే లక్ష్యంగా మహాత్మా జ్యోతిరావు పూలే పనిచేశారని ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు జల్ల బాలమణి అన్నారు. బాదేపల్లి పట్టణంలో గురువారం రోజుజ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు పెద్దమందడి విద్యార్థులు ఎంపికయ్యారు



**పెద్దమందడి:మేజర్ న్యూస్ :** ఈనెల 6 వ తేదీన గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అండర్ 14 బాలురు మరియు బాలికల సెలక్షన్లలో పాల్గొని పెద్దమందడి ఉన్నత పాఠశా లలో ఏడవ తరగతి చదువుతున్న ఆర్ .రేవతి, ఆర్ అంజలి 9వ తరగతి చదువుతున్న శివ శంకర్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతన్న ఫిజికల్ డైరెక్టర్ మన్యం యాదవ్ తెలిపారు వీరు నవంబర్ 29,30, డిసెంబర్ 1 వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు ఎంపికైన విద్యార్థులను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం అభినందించారు .

## తాటికొండ పాఠశాలలో పాముల పై అవగాహన



**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల తాటికొండలో గురువారం జడ్చర్ల డిగ్రీ లెక్చరర్ సదాశివయ్య పాఠశాల విద్యార్థులకు పాములపట్ల అవగాహన చైతన్య ప్రదర్శన చేపట్టారు. కొన్ని పాములే విషయాన్ని కలిగి ఉంటాయని పాముల వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని, రైతులకు ఎంతో మేలు చేస్తాయని, నివాసాలు చుట్టుపక్కల ప్రాంతాల్లో కనపడ్డ పాములను చంపకుండా తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు .కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## త్వరలో పీయూకు న్యాక్ పీర్ టీం సందర్శన : పీయువీసీ



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:**–గత ఐదేళ్ళల్లో జరిగిన పురోగతిని, అదేవిదంగా రీసెర్చ్ ఆర్టికల్స్, పబ్లికేషన్స్, సెమినార్స్ మొదలగు అన్నిటిని ఐక్యూఏసికు సాఫ్ట్ కాపీ పంపి, హార్డ్ డాకుమెంట్స్ సిద్దంగా ఉంచుకోవాలని గురువారం వీసీ శ్రీనివాస్ ఒప్పంద అధ్యాపకులను ఉద్దేశించి అన్నారు. ఈ సమావేశంలో ఓఎస్డీ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ చంద్ర కిరన్,డాక్టర్ నూర్జహాన్, డాక్టర్ బషీర్ అహ్మద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహిళా సంఘ ఆధ్వర్యంలో వనభోజనలు



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** కార్తిక మాసాన్ని పురస్కరించుకొని దేవరకద్ర పట్టణ కేంద్రాన్ని చెందిన మహిళలు, ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తంగిడి, మాద్యర్, ఇడ్లూరు, నారాయణపేట, మరియు గుహపాంతాలలో ఉన్న ఆలయాలు సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి వనభోజన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది ఎల్ ఓ సి లు అందజేసిన ఎమ్మెల్యే జి,మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** చిన్న చిన్న మండల కేంద్రానికి చెందిన తెలుగు బుజ్జమ్మ అపరేషన్ కోసం హైద్రాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి సీఎం సహాయ నిధి ద్వారా రూ, 2, లక్షల, 50,000 వేల రూపాయల ఎల్ ఓసి నీ అదేవిధంగా మండలంలోని ఉంద్యాల గ్రామానికి చెందిన బండారి బాబు గుండె సంబంధిత ఆపరేషన్ కోసం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందిన బండారి బాబుకు రూ,1,00000 లు వారి కుటుంబ సభ్యులకు దేవరకద్ర నియోజక వర్గం శాసనసభ్యులు జి. మధుసూధన్ రెడ్డి జిఎంఆర్ ఎల్ ఓ సి ని అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కోసం సీఎం సహాయనిధి పథకం ద్వారా ఎంతో మందికి సహాయము చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహిమూద్ జాకీర్ మండల కాంగ్రెస్ నాయకులు గూడూరు శేఖర్ ఉంద్యాల గ్రామ పార్టీ అధ్యక్షులు మోహిన్ కాంగ్రెస్ నాయకులు సురేష్ ,ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు

## ఆనందోత్సవలో రైతన్నలు. ముఖ్యమంత్రి. ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకాలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామంలో రైతన్నలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ చిత్రపటాలకు పా లా భి షే కా లు నిర్వహించారు. అనంతరం రై త న్న లు . కాం గ్రె స్ నాయకులు.కోనా రాజశేఖర్.మాట్లాడుతూ. రైతులకు క్వింటాల్ కు 500 ల రూపాయలు వేస్తున్న సందర్భంగా ఆనందోత్సాహాలతో రైతుల సంబరాలు జరుపుకుంటున్నారని.ఎకరాకు 10.నుండి.12. వేళ.రూపాయల.చోపున్న. ప్రభుత్వం.నుండి నేరుగా రైతుల అకౌంట్లో. జమ కావడం వలన ప్రతి రైతుకు ఎంతో మేలు జరుగుతుందని.ఈ సందర్భంగా ప్రతి రైతు కూడా ఆనందోత్సవాల్లో సంబరాలు జరుపుకుంటున్నారని వారు తెలిపారు.

## దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి పిఎస్‌సిఎస్ చైర్మన్ డోకుర్ నరేందర్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** నేడు ఉదయం 10 గంటలకు స్థలం.మహబూబ్‌నగర్‌జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సింధు హొటల్ ప్రక్కన దీక్ష దివస్ కార్యక్రమాము సందర్భంగా . ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ ఎస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.మాజీ మంత్రి. .శ్రీనివాస్ గౌడ్. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీ. దీక్ష దివాస్ ఇంచార్జ్ క్యామ మల్లేష్. జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొంటానరని కావున దేవరకద్ర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనవలసిందిగా కోరుతున్నాము. మని దేవరకద్ర పి ఎ సి ఎస్ చైర్మన్ డోకు నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**దేవరకద్ర మేజర్ న్యూస్** =.దేవరకద్ర మండలం గుడిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని అమరేశ్వర్ రెడ్డి గ్రామానికి చెందిన దాసరి ఎల్ల మ్మ మరణించడం తో వారి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000/ ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, తొండ చంద్రశేఖర్,రాములు గౌడ్, విఘ్నేశ్వర రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సంజీవ, మన్నెం తదితరులు పాల్గొన్నారు.

## ధీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**కోయిలకొండ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించే ధీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని భీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య తెలిపారు. అదేవిధంగా మండలంలో ఉన్న గ్రామ గ్రామాలలోని భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దీక్షా దివాసులో పాల్గొనడానికి తరలిరావాలని ఆయన కోరారు.

## ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే 134 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పూలే చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, ఈ కార్యక్రమలో ఆనంద్ కుమార్, ఏపీ మల్లయ్య, కానుగుల జంగయ్య, గోపాల్, రమేష్ చారి, గంగాధర్ చారి, శ్రీనివాస్ , కౌన్సిలర్ గోరటి గోరేటి శ్రీనివాసులు, విజయ్ కుమార్ రెడ్డి, సుధాకర్, రావుల చెన్నకేశవులు, మల్లేష్ తదితరులు ఉన్నారు.

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కెపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నాగపూర్ మధు అన్నారు. కెవిపిఎస్ డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆత్మ జ్యోతి రావు పూలే వర్ధంతిని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం పాలమూరు యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించింది అతిథిగా పాల్గొన్న పీజీ కళాశాల ప్రిన్సిపల్ చంద్ర కిరణ్ ,వైస్ ప్రిన్సిపల్ కృష్ణయ్య ,గారు బీసీ సెల్ డైరెక్టర్ ప్రవీణ ,రామ్మోహన్ జి బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి వెంకటేష్ ,ప్రొఫెసర్ గాలేన్న , రవీందర్, చంద్రశేఖర్, భూమయ్య, అర్జున్, సంధ్యారాణి ,రామ్మోహన్ టీచింగ్ నాన్ టీచింగ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు స్థానిక సిగ్నల్ గడ్డ, ఎమ్ఆర్‌సి భవనం వద్ద జ్యోతిబాపూలే విగ్రహాలకు గురు వారం పూలమాలలు వేసినివాళులుఅర్పించారు. జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత , మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి , ఎం ఈ ఓ మంజులాదేవి గారు,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య , స్థానిక కౌన్సిలర్లు రఘురాం గౌడ్, ప్రశాంత్ రెడ్డి ,ఉమా శంకర్ గౌడ్, రమేష్, చైతన్య చౌహన్, నాయకులు అల్వాల్‌రెడ్డి, కొనేటినరసింహులు, పరమటయ్య, ప్రజా సంఘాల నాయకులు కృష్ణ యాదవ్,శేఖర్ యాదవ్, రాధాకృష్ణ, ఆంజనేయులు, మహేందర్,చంద్రమౌళి పాల్గొన్నారు.

**నర్వ మేజర్ న్యూస్:** భారతీయ తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి నర్వ మండల కేంద్రంలో బిసి కమిటీ భవన్ లో 134 వ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే కు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సంఘం మండల అధ్యక్షులు సుదీర్,బిసి గ్రామా అధ్యక్షులు ఐలప్ప యాదవ్,నాయకులు గడ్డం నర్సింలు,సర్వర్ ఖలీల్,డాక్టర్ శంకర్,మేస్త్రి ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ వెంకటయ్య, అటొ రఫి,గొల్ల రామచంద్రయ్య, అట్టొ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**పాలమూరు మేజర్ న్యూస్:** మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా గురువారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక కెవిపిఎస్ కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షులు మాణిక్యరాజా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట రాములు పాల్గొని మాట్లాడారు. బడుగు బలహీనవర్గాలు , మహిళల అభివృద్ధి కోసం పాటుపడ్డ మహానుభావుడు, మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో కెవిపిఎస్ టౌన్ కార్యదర్శి ఆది విష్ణు, నాయకులురాజు,నందు,భాస్కర్,సురేష్,విజయ్ పాల్గొన్నారు.

**ఐజ మేజర్ న్యూస్,** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు , ప్రజా సంఘాలు, కుల సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, వివిధ పార్టీల ప్రతినిధులు, పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు

**అలంపూర్ మేజర్ న్యూస్** :సామాజిక అసమానతలు అంతరాలు లేని సమాజమే మహాత్మా జ్యోతిబాపూలే లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. గురువారం కెవిపిఎస్ సమసమాజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పూలే 134 వర్ధంతి నిర్వహించారు. అల్లంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమ సమాజ సేవా ట్రస్టు డైరెక్టర్లు వెంకట్రామయ్య శెట్టి నందు లెక్చరేర్ రాజు ఆశన్న నరసింహ కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి నాగరాజు టౌన్ అధ్యక్ష కార్యదర్శులు అయ్యప్ప మౌలాలి గంగన్న శ్రీనుమాలిక్ భాష రఫీ మద్దిలేటి రవి తెలిపారు తదితరులు పాల్గొన్నారు

**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక పూలే చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి కార్యక్రమంలో హాజరైన వివిధ ప్రజాసంఘాల , రాజకీయ పార్టీల నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్,ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఎరుకలి హక్కుల పోరాట నాయకుడు వెంకటయ్య ,అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు పొల్లప్ప, దత్తాత్రేయ, బి.సి.ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామాంజనేయులు గౌడ్, కోశాధికారి రంగప్ప యాదవ్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్,బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం సహాయ కార్యదర్శి రవికుమార్, కోశాధికారి త్రిమూర్తి, మహాత్మ జ్యోతిబాపూలే సంఘ అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి నారాయణ, కట్ట వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

**కోస్గి మేజర్ న్యూస్:** సమసమాజ స్థాపనకు మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని కోస్గి తహసీల్దార్ శ్రీనివాసులు,మండల అభివృద్ధి అధికారి శ్రీధర్ లు అన్నారు. గురువారం కోస్గి మండల ప్రజాపరిషత్



కార్యాలయ ఆవరణలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి వేడుకలలో పాల్గొని జ్యోతిబాపూలే,సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. నారాయణపేట జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చందనగారి వేణుగోపాల్ ముదిరాజ్, కొడంగల్ తాలూకా బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్, బీసీ సంఘం నాయకులు బాలకృష్ణ గౌడ్, తాలూకా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బ్యాగరి రాములు,మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు పోచప్ప, శ్రీకాంత్, కనకప్ప పాల్గొన్నారు

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** అనగారిన వర్గాల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన మహాత్ముడు జ్యోతిబా పూలే అని బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య అన్నారు. జ్యోతిబాపూలే 134వ వర్ధంతిని పురస్కరించుకొని బూర్గుపల్లి, జడ్చర్ల మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో వడ్లని శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, కౌన్సిలర్ రఘురాం గౌడ్, గొడుగు నర్సిములు, లింగం పేట్ శేఖర్, రామస్వామి, యాకోబు, కిషోర్ కుమార్, శంకర్ గోపాల్, రాములు, గోనెల రాధాకృష్ణ, వెంకటేష్,చెన్నయ్య పాల్గొన్నారు

**పాలమూరు మేజర్ న్యూస్:** తాటికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిరావు పూలే కుల వివక్షత , అంటరానితనం నిర్మూలన బాలికలకు స్త్రీలకు విద్య ఆవశ్యకతకు చేసిన కృషిని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు పట్నం చెన్నయ్య, శారద, పద్మజ, శోభారాణి ,లక్ష్మి, స్వరూప, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

## కాటన్ మిల్లును సందర్శించిన డిస్పి



**నారాయణపేట మేజర్ న్యూస్:** మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగంపల్లి వద్ద ఉన్న భాగ్యలక్ష్మి కాటన్ మిల్లు అగ్ని ప్రమాదానికి గురైన సందర్భంగా డిఎస్పీ నల్లుపు లింగయ్య రూరల్ ఎస్ఐ రాముడు గురువారం రోజు సంఘటన స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదానికి గల కారణాలు పరిశీలించారు.

## కాటన్ మిల్లులో భారీ అగ్నప్రమాదం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం లింగంపల్లి దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి కాటన్ మిల్లులో గురువారం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భారీగా పత్తి దగ్ధం అయి కోట్ల రూపాయల నష్టం జరిగింది. మంటలు అంటుకున్న విషయాన్ని గుర్తించిన కూలీలు ఆర్పే ప్రయత్నం చేసిన ప్రయోజనం లేకపోయింది మిల్లులో ఉన్న పత్తి మొత్తం దగ్ధం అయిపోయింది. సంగతనవ్వలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకోగా అప్పటికే పత్తి బూడిద అయుపోయింది. ఈ సంఘటన తెలుసుకున్న బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామా జీ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కాటన్ మిల్లు యజమాని శ్రీనివాస్ లాహెూ టి నీ పరామ ర్శించారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు

## చెరుకు తోటకు నిప్పండించిన గుర్తు తెలియని వ్యక్తులు

**మక్తల్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని అనుగొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గడ్డం రమేష్ తన వ్యవసాయ పొలంలో 6.00 ఎకరాల చెరుకు పంట వేశానని ఆ చెరుకు పంట ఇప్పుడు క్రాప్ దశలో ఉందని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వారి ఉద్దేశపూర్వకంగానే నిప్పంటించారని ఆ నిప్పంటిన చెరుకు పంట విలువ సుమారు మూడు లక్షల విలువ ఉంటుందని ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని చెరుకు తోటకు నిప్పు అంటించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గడ్డం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు.

## లోపించిన పారిశుధ్యం పట్టించుకోని అధికారులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామంలో పారిశుధ్యం లోపించి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బిజెపి నాయకుడు తిరుపతి ఆరోపించారు. మిషన్ భగీరథ నీళ్లు కూడా సక్రమంగా రావడం లేదన్నారు. ఓ వ్యక్తి మిషన్ భగీరథ వాటర్ పైఫ్ కు మోటార్ పెట్టుకొని, వచ్చే కొన్ని నీటిని దుర్వినియోగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో పారిశుధ్య కార్మికులు చెత్తను సరిగ్గా తీయడం లేదన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని గ్రామంలో పారిశుధ్యం లేకుండ చూడాలన్నారు. ఈ విషయం పంచాయతీ సెక్రటరీని మేజర్ న్యూస్ వివరణ కోరగా తక్షణమే అట్టి పనులను చేయిస్తామన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని నేడు మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా..!!



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం రోజు మండల కేంద్రాల్లో జరిగే దర్నాలు విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ తెలిపారు. గురువారం రోజు జిల్లా విద్యాధికారి మరియు నారాయణపేట మండల విద్యాధికారి కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా పెండింగ్లో ఉన్న పెండింగ్లో ఉంది బిల్లులను వెంటనే విడుదల చేయాలని, 9 నెలలుగా పెండింగ్లో ఉన్న కోడిగుడ్ల బిల్లులను ఇవ్వాలని అన్నారు. ఫుడ్ పాయిజన్ పేరుతో మాగనూరు మండల కేంద్రంలో మధ్యహ్న బోజన పథకం నిర్వహిస్తున్నా ఫుడ్పాయిజన్ వల్ల తొలగించిన తర్వాత కూడా ఫుడ్ పాయిజన్ అయిందన్నారు. అందువల్ల పాత ఏజెన్సీ ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కార కోసం జరిగే ధర్నాలో మధ్యాహ్న భోజన కార్మికులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. జిల్లా విద్యాధికారి కార్యాలయంలోని సూపరెండెంట్ నరసింహారెడ్డి గారికి మండల విద్యాధిజారి బాలాజీకి వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆ యూనియన్ జిల్లా నాయకులు యాదమ్మ జ్యోతి బాలమని తదితరులు ఉన్నారు

## ప్రభుత్వంపై బురద జల్లె ప్రయత్నం చెయ్యొద్దు, మీ స్థాయికి తగ్గట్టు మాట్లాడండి

### - బిఆర్ఎస్ పార్టీ నాయకులకు హెచ్చరిక - నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్



**నర్వ మేజర్ న్యూస్,:** నర్వ మండల కేంద్రంలో గురువారం రోజు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ అధ్యక్షతన నిర్విహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చిన్నయ్య సాగర్ మాట్లాడుతూ బుధవారం నర్వ మండలంలో మరియు నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీపై, రేవంత్ రెడ్డి పై, అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము అని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, వారి పార్టీకి చెందిన నాయకులు, మాగనూర్ మండలంలో మద్యాన బోజనానికి సంబంధించిన విషయాన్ని పూర్తిగా రాజకీయం చేస్తూ, రాజకీయ పబ్బం గడపడానికి ప్రయత్నాలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల తీరును ఖండించారు. మఖ్తల్ నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి, భూత్పూర్ రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసే విషయంలో ప్రజలను బిఆర్ఎస్ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారు అని అన్నారు. గత పది సంవత్సరాలు అదికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు నర్వ మండలానికి, మఖ్తల్ నియోజకవర్గానికి ఒక్క సాగునీటి ప్రాజెక్టు తీసుకురాకుండా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించే మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని వ్యతిరేకిస్తూ, కాంగ్రెస్ పార్టీపై ఓర్వలేక పోతున్నారు అని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు వారి స్థాయిని మరచిపోయి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పై మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఉండే నర్వ మండలాన్ని బిఆర్ఎస్ కలుషితం చేస్తుంటే, చూస్తూ ఊరుకోమని భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కటినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. లగచర్ల ఘటనపై మాట్లాడుతున్న రాజుల ఆసి రెడ్డి, ఆనాడు చిత్తనూరు విత్తనాల కంపెనీపై వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల పై రౌడీ సీట్లుగా కేసులు నమోదు చేశారు. మరి ఆనాడు చిత్తనూరు విత్తనాల కంపెనీకి జీవో ఇచ్చింది ఎవరు? టిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని హెచ్చరించారు. ఇష్టం సారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని మండిపడ్డారు. జిల్లా నాయకులు నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉండి చేసింది ఏమీ లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మీ స్థాయికి తగ్గట్టుగా మాట్లాడితే మంచిది అని హెచ్చరించారు. వరి కొనుగోలు విషయంలో రైతులు అమ్ముకున్న 48 గంటల్లో డబ్బులు అకౌంట్లో పడుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టుగా 500 రూపాయలు బోనస్ కూడా ఇస్తుందని అన్నారు. 10 సంవత్సరాలు ప్రభుత్వం లో ఉండి సంగబండ కెనాల్ లో ఉన్న బండను తీయడానికి చాతకాలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు వివేకవర్ధన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి 10 కోట్ల రూపాయలు మంజూరు చేయించి కెనాల్ లో ఉన్న బండను తొలగించడం జరిగిందని తెలియజేశారు. ఈ పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శరణప్ప, జిల్లా నాయకుల కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి, అయ్యన్న, గడ్డం నరసింహులు, బీసం రవికుమార్, సుదర్శన్ గౌడ్, రాములు గౌడ్, చంద్రకాంత్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏపియం నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన ఏకరూప దుస్తుల పంపిణీ



**మాగనూరు మేజర్ న్యూస్...**మండల కేంద్రంలోని మహిళా సమైక్య విభాగంలో నేడు ఏపిఎం వనిత కుమారి నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు అందని ఏకరూప దుస్తుల పంపిణీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు పుస్తకాలు మరియు ఏకరూప దుస్తులను అందించడానికి గాను కొన్ని వేల రూపాయలను ఖర్చు చేస్తున్నప్పటికీ ఈ యొక్క అంశంపై ఏకరూప దుస్తుల పంపిణీ 45 రోజుల గడువులోనే పాఠశాలలకు అందించాలని ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నప్పటికీ కూడా మహిళా సంఘం వారికి మాగనూరు మండలం లోని 3187 యూనిఫామ్స్ అందించమని అధికారికంగా వారికి సమాచారం ఉన్నప్పటికీ అందులో ఇప్పటివరకు కనీసం 50% కూడా దుస్తుల పంపిణీ జరగకుండా ప్రభుత్వ అందిస్తున్నటువంటి దుస్తుల పంపిణీలను నిర్లక్ష్యంగా వహిస్తూ మహిళ సమస్యలోనే మూలకు వాటిని పారవేసి గురువారం డిపిఎం మాసన్న మహిళా సమైక్యకు చేరుకున్న సందర్భంలో ఇప్పటివరకు ఎంతవరకు దుస్తుల పంపిణీ జరిగిందన్న విషయాన్ని అడిగినప్పటికీ ఏపిఎం వనితకుమారి ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తూ మరియు సమాచారాన్ని అందించకుండా గదులలోనే మునిగిపోయినటువంటి దుస్తుల పంపిణీ చూపించకుండా తాళం వేసి డిపిఎం మాసన్న అడిగినప్పటికీ తాళం లేదు అంటూ మాట దాటవేస్తున్నప్పటికీ డిపియం మాసన్న తాలాన్ని పగలగొట్టండి అంటూ చెప్తే అప్పుడు గానీ ఆ యొక్క గది తాలాన్ని తెరవలేదు అప్పటికి ఆ గదిలో దాదాపుగా 500 నుండి 1000 దుస్తుల వరకు చూసి డిపిఎం మాసన్న మాట్లాడుతూ ఇది తప్పకుండా ఇక్కడున్నటువంటి ఏపియం వనిత మరియు సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఈ విధంగా జరిగిందని తప్పకుండా ఈ విషయాన్ని పిడి దగ్గరకు సమాచారాన్ని పంపించి త్వరలోనే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు 298 మంది విద్యార్థులకు గాను 104 మంది విద్యార్థులకు మాత్రమే అందిందని మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలకు ఇంకా పూర్తిగా దుస్తులు పంపిణీ జరగలేదని చెప్పడం జరిగింది అదేవిధంగా ఇప్పటికీ మండల మహిళా సమైక్య అధ్యక్ష ఎన్నిక జరిగి దాదాపుగా రెండు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఖాతాను పాతవారి పేరు మీదనే నడుస్తున్నటువంటి సమాచారం ఈ విషయంపై వివరణ కోరగా డిపిఎం మాసన్న ఎదురుగా సీసీలు అందించినటువంటి సమాచారం మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏపిఎం వనిత కుమారి మాత్రమే ఈ విధమైనటువంటి నిర్ణయాలు తీసుకుంటుంది అని చెప్పడంతో డిపిఎం మాసన్న మాట్లాడుతూ ఇక్కడ సీసీలకు మరియు ఏపియం మధ్య కోఆర్డినేషన్ లేదని మరియు ఏపిఎం వనిత కుమారిని అడిగి తప్పకుండా మీరు రెండు రోజుల్లో ఈ యొక్క నూతన ఖాతాను తెరవాల్సిందిగా హెచ్చరించడం జరిగింది అలాగే డిపిఎం మాసన్న ఏకరూప దుస్తుల పంపిణీ సంబంధించి వివరాలు ఏపిఎం అందించకపోవడం విడ్డూరంగా మారిపోయింది సాయంత్రంలోగా నేను సమాచారాన్ని అందిస్తానని చెప్పిన డిపిఎం మాసన్న కూడా సమాచారం అందించకపోవడం పట్ల అసలు ఏం జరుగుతుందన్న విషయం ప్రజల కు సందిగ్ధంగా మారింది ఈ యొక్క కార్యక్రమంలో ఏపిఎం వనిత కుమారి డిపిఎం మాసన్న సీసీలు గంగాధర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు : ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కేఎం మహేందర్



**నర్వ మేజర్ న్యూస్:** మాగనూరులో ఫుడ్ పాయిజన్ తరుచూ జరుగుతుండటం ప్రభుత్వ బడులకి నాణ్యమైన సన్న బియ్యంతో భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం మహేందర్ తెలిపారు. వారు మాట్లాడుతూ అలాగే లగచర్ల కొడంగల్ లో అమాయక గిరిజనులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో వేయడాన్ని ఖండిస్తూ వెంటనే వారిని విడుదల చేయాలని అన్నారు. వారి భూములు వారికిచ్చి వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న వంట ఏజెన్సీలకు పెండింగ్ బిల్లులు చెల్లించి , స్కావెంజర్ స్వీపర్స్ లను నియమించి విద్యార్థులకి నాణ్యమైన సన్న బియ్యంతో కూడినటువంటి అన్నాన్ని మధ్యాహ్న భోజనంలో వడ్డించాలని తెలిపారు. మెను ప్రకారం గుడ్డు, అరటిపండు వారంలో క్రమం తప్పకుండా ఇవ్వాలని, అద్దె భవనాల్లో ఉన్న గురుకులాలకీ కొత్త బిల్డింగ్స్ నిర్మించాలని మక్తల్ లో కొత్తగా ఏర్పాటైన డిగ్రీ కళాశాలలో అన్ని రకాల కామన్ విద్యా కోర్స్ లను ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ అసమర్థ పాలకుల నిర్లక్ష్యంతో వ్యవహరించొద్దని హెచ్చరిస్తూ అందుకు నిరసనగా పెద్దయెత్తున ఛలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా ముందుగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే.యం.మహేందర్ ని అర్ధరాత్రి అరెస్ట్ చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని విద్యా వైద్య సమస్యలను తక్షణమే పరిష్కరించి ఒక ప్రణాళిక బద్ధంగా విద్యా వ్యవస్థ నాణ్యతను మెరుగుపరచేందుకు చర్యలూ పూనుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో భారత విద్యార్థి సమాఖ్య/ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కీ పిలుపునివ్వాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## జాతీయస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు కె. అర్చన ఎంపిక



**కృష్ణ మేజర్ న్యూస్:** జాతీయస్థాయి జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు మండలంలోని ముడుమాల్ జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కె. అర్చన ఎంపికైనట్లు రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు విశ్రాంత పిఈటి బి. గోపాలం అన్నారు. అక్టోబర్ 3 నుండి 5 వరకు నారాయణఖేడ్లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ బాల బాలికల షూటింగ్ బాల్ పోటీలలో నారాయణ పేట జిల్లా బాలబాలికల జట్ల నుండి ముడుమల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశాలి ,కావేరి, శిరీష ,అర్చన ,నవిత, అరవిందు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొని 28 జిల్లాలతో పోటీపడి నైపుణ్యతను ప్రదర్శించి నాలుగో స్థానం పొందడంతో గురువారం జడ్పీ హైస్కూల్ లో అసోసియేషన్ అధ్యక్షులు, జిహెచ్ఎం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించి ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిఈటి మీనా కుమారుని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ జాతీయ స్థాయి జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన అర్చన వెస్ట్ బెంగాల్ కలకత్తాలో డిసెంబర్ 25 నుండి 30 వరకు జరుగు జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చాటి జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని అభినందిస్తూ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్, పీఈటీ మీనా కుమారి, కురుమయ్య, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ ,రమేష్ ,మాధవి, గాయత్రి, తిమ్మప్ప ,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి -అదనపు కలెక్టర్ సీతారామరావు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ సీతారామరావు అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని జయ ప్రకాష్ నగర్ తాండ సోషల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాల హాస్టల్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ హాస్టల్ పరిసరాలను పరిశీలించారు, వంటగది, వంట సరుకులను, కూరగాయలను పరిశీలించారు. ఆనంతరం హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు అందించారు, వంట గదిలో వెలుతురు ఎక్కువగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు, పరిసరాలు, బాత్రూములు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, విద్యార్థులకు నాణ్యమైన మంచి పోషకాహారం అందించాలని ఆదేశించారు, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, ఆనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు, అయన వెంట డీఎస్ఓ శ్రీనివాస్, ఆర్డీవో శీను నాయక్, తహశీల్దార్ ఇబ్రాహీం, ప్రిన్సిపాల్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ భవన నిర్మాణ పనుల పరిశీలన



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల మున్సిపాలిటీ భవన నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత వైస్ చైర్మన్ సారికతో కలసి పరిశీలించారు. భవన నిర్మాణ కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడి పనుల్లో వేగం పెంచాలని, త్వరగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని కొరారు. ఆమె వెంట స్థానిక కౌన్సిలర్లు రఘురాం గౌడ్, ప్రశాంత్ రెడ్డి, నందకిషోర్, సతీష్ , రమేష్ , నాయకులు శ్యామ్ , నరసింహులు, రాంమ్మోహన్, కృష్ణారెడ్డి, పరమటయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులు అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి' -డీఈవో విజయ్ కుమార్



**మహబూబ్ నగర్,** విద్యార్థులు శాస్త్రీయ ఎ ొ ై ఖ రి ని పెంపొందించుకుని, అ ధ ు ు నా త న పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని పురోగమించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. ప్రవీణ్ కుమార్ అన్నారు. మహబూబ్‌నగర్‌లోని భారత్ స్కౌట్స్ - గైడ్స్ సమావేశ మందిరంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చెకుముకి రాష్ట్ర సంబరాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. విజ్ఞానాన్ని అందించి,అజ్ఞానాన్ని ప్రచారం చేయడంలో జనవిజ్ఞాన వేదిక కృషి అభినందనీయమైందని కొనియాడారు. కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ జంతు శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ గురుస్వామి, ఏఎమ్ఓ డి. శ్రీనివాస్ జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రహ్లాద రెడ్డి,గౌరవ అధ్యక్షులు ఆర్.రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట స్వామి, ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, కార్యదర్శులు వేణుగోపాల్ వర్మ, శ్యాంసుందర్, సతీష్ కుమార్, ప్రమోద్ కుమార్, పిల్లలమర్రి సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి శంషీర్, వివిధ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మాజీ ఎమ్మెల్యే బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్. రాజేందర్ రెడ్డి గురువారం దామరగిద్ద మండలంలోని లోకుర్తి చాకలవాన్ పల్లి ,కాంసాన్ పల్లి గ్రామాలలో బొడ్రాయి ప్రతి స్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయా గ్రామాలలో బీ ఆర్ ఎస్ ప్రజలు పెద్దమొత్తంలో స్వాగతం పలికారు కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మాజీ ఎంపిపి బక్క నరసప్ప , మాజీ వైస్ ఎంపిపి దామోదర్ రెడ్డి. కానుకుర్తి వెంకట్ రెడ్డి లోకూర్తి బసంత్ రెడ్డి కిష్టప్ప గుర్నాథ్ గౌడ్ ఉలిగుండము కిషన్ రావు పార్టీ కార్యకర్తలు మదుగౌడ్ , రాంచందర్ గౌడ్ తదితరులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు

## విద్యకు అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ





**వంగూరు మేజర్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన గురువారం స్థానిక నాయకులతో కలిసి మండలంలోని మిట్ట సద గోడు ఉల్లంపల్లి గ్రామాలలో అంగన్వాడి నూతన భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలకు కావలసిన అదనపు గదులు అంగన్వాడి నూతన భవనాల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు దీంతోపాటు మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న తరుణంలో గ్రామాలలో గల సమస్యలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. గ్రామాలలో కావలసిన అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు పరచ నున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీ మోహన్ ఎంపీడీవో విజయభాస్కర్ ఎం పి ఓ వెంకటేశ్వర్లు పి ఆర్ డి ఈ చంద్రకళ ఏ ఈ మణిపాల్ అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీమతమ్మ అంగన్వాడీ టీచర్ పుష్పలత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి రమేష్ గౌడ్ క్యామ మల్లయ్య శంకర్ యాదవ్ రాజశేఖర్ రెడ్డి తిరుమలయ్య వెంకట్ రెడ్డి మధుకర్ రెడ్డి జనార్ధన్ శివ శంకర్ శేఖర్ పాండు కృష్ణ సలేశ్వరం చంద్రమౌళి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన వరి ధాన్యానికి రెండు రోజుల్లో రైతులకు పేమెంట్ పూర్తి చెయ్యాలి : కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి రెండు రోజుల్లో ట్యాబు ఎంట్రీలు, పేమెంట్లు 90 శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో పిపిసి లలో వరి ధాన్యం కొనుగోళ్లు, పేమెంట్ల విషయంపై అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి టాబు ఎంట్రీలు, పేమెంట్లు 90 శాతం పూర్తి కావాలని ఆదేశించారు. ఏపీఎంలను పీపీసీలకు పంపి ఈ ప్రక్రియ వేగవంతం అయ్యేలా సూచనలు ఇవ్వాలని డి ఆర్ డి ఓ కు ఆదేశించారు. ప్రతి పీపీసీలో ధాన్యం కొనుగోళ్లపై పేమెంట్లు 90 శాతం పూర్తి కావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో పేమెంట్లు ఆపే పరిస్థితి ప్రసక్తి లేదన్నారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 46,722 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని, కాగా 25,543 మెట్రిక్ టన్నుల ధాన్యానికి రూ. 59.26 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయిందన్నారు. మిగతా పేమెంట్లు కూడా రెండు రోజుల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డి ఆర్ డి ఓ ఉమాదేవి, డిసి ఓ ప్రసాదరావు, సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలి : జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల( ఆనంద నిలయం), ఎస్సీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా స్థానిక ఎస్సీ ఆనంద నిలయానికి వెళ్లిన కలెక్టర్ అక్కడ విద్యార్థినులకు వడ్డిస్తున్న అల్పాహారాన్ని పరిశీలించారు. వంట గదిలో నిల్వ ఉంచినకూరగాయల ను చూశారు. అనంతరం డార్మెటరీకి వెళ్లి విద్యార్థి నులకు సరిపడా దుప్పట్లు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. చివరగా వసతి గృహం లోని మెనూ బోర్డును చూసి గురువారం నాటి అల్పాహారం కిచిడి ఉండగా విద్యార్థినులకు జీరా రైస్ వడ్డించిన విషయాన్ని గుర్తించిన కలెక్టర్ అక్కడి సిబ్బందిని ప్రశ్నించారు.మెనూ ప్రకారం కాకుండా వేరే అల్పాహారం ఎలా ఇస్తారని నిలదీశారు. ఇకపై క్రమం తప్పకుండా మెనూ ప్రకారం నాణ్యత తో కూడిన ఆహారాన్ని అందిం చాలని సూచించారు. తినడానికి ముందుచేతులను శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థినులకు చెప్పారు. వంట చేసే సిబ్బంది కూడా పరిశుభ్రత పాటించాలని, వంట గది, కూరగాయలు, స్టోర్ గది శుభ్రంగా ఉంచు కోవాలని తెలిపారు. వంట చేసే ముందు కూరగాయలు, బియ్యాన్ని శుభ్రంగా కడగాల ని తెలిపారు. అనంతరం కలెక్టర్ సమీపంలోనే గల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి అక్కడి విద్యార్థు లు తింటున్న అల్పాహారాన్ని పరిశీలించి, అల్పాహారం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అయితే బాలుర వసతి గృహా%శీ% లో మాత్రం కిచిడి ఉండటంతో ఇక్కడ మెనూ ప్రకారం ఇస్తున్నారు . మరి బాలికల వసతి గృహా%శీ% లో ఎందుకు ఇవ్వలేదని మరో సారి వార్డెన్ ను ప్రశ్నించారు. వంటగది కి వెళ్లి సరకుల నాణ్యత ను చూశారు. వంట చేసే సిబ్బంది చేతి తొడుగు లు, హెడ్ క్యాప్ లను ధరించి, శుభ్రమైన చేతులతో వంట చేయాలన్నారు. కాగా ఒకరి ద్దరు విద్యార్థులు వసతి గృహం లో నీళ్ళు నాలుగు రోజులుగా రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి నీటిని సరఫరా చేయించాలని అక్కడి వార్డెన్ ను ఆమె ఆదేశించారు. అలాగే వసతి గృహాలకు బయటి నుంచి తెస్తున్న ప్యూరిఫైడ్ వాటర్ నమూనాలను తీసుకుని పరీక్ష చేయించాలని సూచించారు.

## చోరీ కేసులో గుగ్గిళ్ళ నాగ శేషు కు జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమాన : ఎస్సై మాధవరెడ్డి.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** చోరీ కేసులో గుగ్గిళ్ళ నాగ శేషు కు జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్సై మాధవరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు చోరీ కేసులో నిందితుడు గా ఉన్న గుగ్గిళ్ళ నాగ శేషును కల్వకుర్తి జూనియర్ సివిల్ జడ్జి కావ్య ముందు హాజరు పరిచినట్లు తెలిపారు, గుగ్గిళ్ళ నాగ శేషు కు ఒక నెల జైలు శిక్షతోపాటు ఒక వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

## 29న వనపర్తి లో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో శుక్రవారం జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ తెలిపారు గురువారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ మండల కార్యాలయంలో సన్నాక సమావేశం నిర్వహించారు మండలం నుంచి పెద్ద మొత్తంలో టిఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా గొర్ల కాపలా సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్ కౌన్సిలర్ రహీం మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు తిరుపతి యాదవ్ శ్రీనివాసులు శరత్ బాబు టౌన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ శేఖర్ నాగరాజు కాశీనాథ్ ఎద్దుల గోపాల్ వడ్డే గోపాల్ గాజుల శ్రీనివాసులు నలబోతు వెంకటేష్ రత్నయ్య కొండయ్య మన్యం నాయక్ దేవయ్య శివ బాల చంద్రయ్య తదితరులున్నారు

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757